ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -47 పేజీలు - 8 వెల - 03/- శనివారం 6 జూన్ 2026

# యధాతథంగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు

**ద్రవ్యపరపతి విధానం ప్రకటించిన ఆర్‌బిఐ**

**రెపోరేటును యధాతథంగా కొనసాగిస్తూ నిర్ణయం**

**ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి**

**ముంబై, జూన్ 05,(రిపబ్లిక్ న్యూస్ ):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లను మరోసారి యథాతథంగా ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. ఇంతకుముందు ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో జరిగిన ద్రవ్య పరపతి సమీక్షల్లోనూ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను మార్చకుండా ఇలాగే ఉంచింది. అంతర్జాతీయ మార్కెట్లో అస్థిరత,



# దేశంలో కొందరు నిరాశావాదులు

**అత్మనిర్భర్ భారత్', దేశ దృఢ సంకల్పన్ని విమర్శిస్తుంటారు**

**సూరత్ సభలో రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విమర్శలు**



**న్యూఢిల్లీ, జూన్ 05,(రిపబ్లిక్ న్యూస్ ):** దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారనీ, 'అత్మనిర్భర్ భారత్' ప్రచారాన్ని, దేశ దృఢ సంకల్పన్ని విమర్శించడమే వీళు పనిగా పెట్టుకున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపైన, కాంగ్రెస్ పార్టీపైనా ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ఇతర దేశాలపై ఆధారపడం వల్ల ఏ దేశం తాను నిజంగా సాధించాల్సిన అభివృద్ధిని అందుకోలేదన్న విషయాన్ని వీరు విస్మరిస్తున్నారని విమర్శించారు. గుజరాత్‌లోని సూరత్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అలజడలు, అస్థిరతను వ్యాప్తి చేయడం ద్వారా అవకాశాలు పొందాలని కోరుకుంటోందని, అయితే దేశ ప్రజలకు వీరి పన్నాగాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తున్నారని ప్రధాని అన్నారు. **మిగతా 2లో...**



# వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అరెస్ట్

**గండిపేట భూ కుంభకోణం కేసులో అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**నకిలీ జీవోలతో ప్రభుత్వ భూముల కబ్జాకు యత్నించినట్లు ఆరోపణలు**

**పరారీలో ఉండగా తమిళనాడులోని కాంచీపురంలో పట్టుబడ్డ బ్రహ్మనాయుడు**

**హైదరాబాద్ జూన్ 05,(రిపబ్లిక్ న్యూస్ ):** హైదరాబాద్ శివారు గండిపేటలో వెలుగుచూసిన వేల కోట్ల రూపాయల భూ కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. **2లో...**

# బే సిటీగా విశాఖ

**కైలాసగిరి నుండి భోగాపురం వరకు అభివృద్ధి**

**విఇఆర్ సమీక్షలో సిఎం చంద్రబాబు**





**విశాఖలో సైకిల్ తొక్కిన చంద్రబాబు**

**ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సైకిల్ సవారీ**

**ఆంధ్రా వర్సిటీలో మొక్కలు నాటిన బాబు**

**విశాఖ జూన్ 05,(రిపబ్లిక్ న్యూస్ ):** విశాఖ పట్నంను బే సిటీ(తీర ప్రాంత నగరం)గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నతాధికారులకు సూచించారు. విశాఖ పర్యటనలో భాగంగా శుక్రవారం స్థానిక నోవాటెల్ హోటల్‌లో విశాఖ ఎకనమిక్ రీజియన్ (విఇఆర్)పై తొమ్మిది జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బే సిటీగా విశాఖ నగరాన్ని తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. విశాఖలోని కైలాసగిరి నుంచి భోగాపురం వరకూ ఈ బే సిటీ ప్రాజెక్టు అభివృద్ధి జరగాల్సి ఉందన్నారు. ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా కైలాసగిరిని తీర్చిదిద్దుతామన్నారు. విశాఖలో విఇఆర్ మోనటరింగ్ ప్రాజెక్టును ఏర్పాటు చేసుకోవాలని, గ్రేహౌండ్స్‌కు చెందిన 303 ఎకరాల్లో కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. **మిగతా 2లో...**

# జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేష్

**అధికారికంగా ఖరారు చేసిన పవన్ కల్యాణ్**

**శనివారం మధ్యాహ్నం నామినేషన్ దాఖలు చేయనున్న రమేష్**

**కష్టకాలంలో నిలిచినందుకే పదవి అన్న జనసేన**

**2015 నుంచి పవన్ వెన్నంటి ఉన్న లింగమనేని రమేష్**



**అమరావతి జూన్ 05,(రిపబ్లిక్ న్యూస్ ):** జనసేన పార్టీకి కేటాయించిన రాజ్యసభ స్థానానికి అభ్యర్థిగా పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ పేరును పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అధికారికంగా ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. లింగమనేని రమేష్ శనివారం **మిగతా 2లో...**

# జీవో 77 ప్రకారమే పోస్టుల భర్తీ

**డీఎస్సీ నియామకాల్లో హారిజాంటల్ రిజర్వేషన్ పై ప్రభుత్వ సమగ్ర వివరణ**

**సుప్రీంకోర్టు ఆదేశాల అమలు అని వెల్లడి**

**అమరావతి జూన్ 05,(రిపబ్లిక్ న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ నియామకాలపై అభ్యర్థులు, మీడియా, సోషల్ మీడియాలో వ్యక్తమవుతున్న సందేహాలు, ఆరోపణలపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో వివరణ ఇచ్చింది. పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్, శాప్ ఎండీ భరణి తదితర ఉన్నతాధికారులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రతి నియామకం నిబంధనల మేరకే జరిగిందని, ఎక్కడా ఎలాంటి అక్రమాలకు తావులేదని తేల్చిచెప్పారు. ముఖ్యంగా, హారిజాంటల్ రిజర్వేషన్ విధానంపై చాలా మందికి సరైన అవగాహన లేకపోవడం వల్లే ఈ అపోహలు తలెత్తుతున్నాయని వారు పేర్కొన్నారు. **2లో...**




# కోట్ల విలువైన ప్రభుత్వ భూముల్లో ఇందిరమ్మ ఇండ్లు

**ఆ స్థలాల్లో మహిళలకు వాటా కల్పిస్తాం**

**: మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హైదరాబాద్ జూన్ 05,(రిపబ్లిక్ న్యూస్ ):** పేదల జీవనోపాధికి ఏ మాత్రం ఇబ్బంది లేకుండా నియోజక వర్గాన్ని యూనిట్ గా తీసుకొని క్యూర్ పరిధిలో పేదలు నివాసముంటున్న ప్రాంతాలకు సమీపంలోనే అల్పదాయ (ఎల్ఐజీ), మధ్యతరగతి వర్గాలకు (ఎంఐజీ) లక్ష ఇండ్లు నిర్మించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. **మిగతా 2లో...**



# ధరిత్రి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రతి ఒక్కరూ అమ్మ పేరిట ఒక మొక్క నాటాలి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేళ పవన్ కల్యాణ్ పిలుపు**

**మూలపాడులోని బటర్ ఫ్లై పార్కులో తెల్ల పొనికి మొక్కను నాటిన పవన్**

**తన తల్లి అంజనా దేవికి అంకితం ఇస్తూ మొక్క నాటిన వైనం**

**2.5 కోట్ల సీడ్ బాల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం**

**అమరావతిజూన్ 05,(రిపబ్లిక్ న్యూస్ ):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒక వినూత్నమైన, అర్థవంతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అటు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని



ఇస్తూనే... ఇటు ఒక భావోద్వేగపూరితమైన వ్యక్తిగత స్పర్శతో ఆయన తీసుకున్న నిర్ణయం ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది.

ఎన్టీఆర్ జిల్లాలోని మూలపాడు 'బటర్ ఫ్లై పార్క్' (సీతాకోకచిలుకల పార్క్)ను సందర్శించిన పవన్ కళ్యాణ్... **మిగతా 2లో...**



# యథాతథంగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు

**మొదటిపేజీ తరువాయి**

పశ్చిమాసియా సంక్షోభం కొనసాగుతున్న తరుణంలో దేశీయ ఆర్థిక వ్యవస్థను సురక్షితంగా ఉంచేందుకే ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తు న్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం.

ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన సమీక్షల్లోనూ ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ యథాతథంగా ఉంచిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది మాత్రం వీటిని పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఆ తర్వాత డిసెంబరులో మరో పావుశాతం తగ్గించింది. దీంతో గతేడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. సవాళ్ల నడుమ ప్రపంచ ఆర్థికవ్యవస్థ అనిశ్చితిలో కొనసాగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మనకు ఎదురయ్యే ఆటుపోట్లను తక్కువ నష్టంతో తట్టుకోగలమని విశ్వాసంతో ఉన్నాం. ఇంధన ధరలు అధికంగా ఉండటంతో వృద్ధి నెమ్మదించింది. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. దీనికి తోడు ఈ ఏడాది వర్షపాతం సాధారణం కన్నా తక్కువ ఉండటం కూడా ప్రభావం చూపించనుంది. అయితే, ఆహార నిల్వలు సరిపడా ఉండటం ఊరటనిచ్చే అంశం. అంతర్జాతీయంగా బలహీన డిమాండ్, రవాణా ఖర్చులు పెరగడం వంటివి ఎగుమతులకు సవాల్‌గా మారాయి. అయితే, దేశీయ ఆర్థిక కార్యకలాపాలు మాత్రం చాలావరకు స్థిరంగా ఉన్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి రేటు అంచనాలను 6.9శాతం నుంచి 6.6శాతానికి తగ్గిస్తున్నాం. రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాలను కూడా 4.6 శాతం నుంచి 5.1శాతానికి పెంచుతున్నాం. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వ సెక్యూరిటీల్లో విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లకు నిబంధనలను సరళీకరించాం. ఈక్విటీ మార్కెట్‌లో ఎన్‌ఆర్‌ఐలు, ఓవర్సీస్ సిటిజన్స్ పెట్టుబడుల పరిమితిని పెంచాం. ఎక్స్ఛేంజ్ రేట్‌పై ఆర్‌బీఐ విధానాల్లో ఎలాంటి మార్పు లేదు. మన దేశీయ కరెన్సీ రూపాయికి నిర్దిష్టమైన రేటును నిర్ణయించాలనుకోవడం లేదు.

పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఆర్థికంగా ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ఆర్‌బీఐ సిద్ధంగా, అప్రమత్తంగా ఉంది.

# ధరిత్రి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**మొదటిపేజీ తరువాయి**

అక్కడ ఎంతో అరుదైన, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన 'తెల్ల పొనికి' మొక్కను నాటారు. ప్రపంచప్రసిద్ధి చెందిన కొండపల్లి బొమ్మల తయారీకి ఈ తెల్ల పొనికి కర్రనే ఉపయోగిస్తారు. ఈ అరుదైన మొక్కను పవన్ కల్యాణ్ తన తల్లి అంజనా దేవికి అంకితం ఇస్తూ నాటడం విశేషం.

ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు ఒక బహిరంగ విజ్ఞప్తి చేశారు. "మనకు జన్మనిచ్చిన తల్లిపై ప్రేమతో, గౌరవంతో ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరిట కనీసం ఒక్క మొక్కనైనా నాటాలి. మనమంతా కలిసికట్టుగా పచ్చదనాన్ని పెంచి, పర్యావరణాన్ని కాపాడుకుందాం" అని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.



**2.5 కోట్ల 'విత్తన బంతుల' భారీ ఉద్యమం!**

రాష్ట్రంలో అడవుల శాతాన్ని, పచ్చదనాన్ని భారీగా పెంచే లక్ష్యంతో పవన్ అత్యంత ప్రతిష్టాత్మకమైన 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఒక భారీ టార్గెట్‌ను నిర్దేశించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 2.5 కోట్ల విత్తన బంతులను సిద్ధం చేసి పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ విత్తన బంతులను అటవీ ప్రాంతాలు, బంజరు భూములు, ప్రభుత్వ ఖాళీ స్థలాలలో చల్లడం ద్వారా సహజసిద్ధంగా అడవుల పునరుత్పత్తి జరిగేలా ప్లాన్ చేశారు.

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలన్నా, పర్యావరణ సమతుల్యతను కాపాడాలన్నా ఇలాంటి హరిత కార్యక్రమాలు అత్యంత కీలకమని పవన్ నొక్కి చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ పచ్చని ఉద్యమంలో చురుగ్గా పాల్గొనాలని ఆయన కోరారు.

# జీవో 77 ప్రకారమే పోస్టుల భర్తీ

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రెండు రకాల రిజర్వేషన్లు అమలవుతాయని అధికారులు వివరించారు. అవి వర్టికల్ (నిలువు) మరియు హారిజాంటల్ (అడ్డం) రిజర్వేషన్లు.

వర్టికల్ రిజర్వేషన్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వంటి సామాజిక వర్గాలకు కల్పించే రిజర్వేషన్‌ను వర్టికల్ రిజర్వేషన్ అంటారు. దీనికోసం 100 పాయింట్ల రోస్టర్ విధానం అమల్లో ఉంటుంది. ఇందులో ప్రతి కేటగిరీకి నిర్దిష్ట రోస్టర్ పాయింట్లు కేటాయించి ఉంటాయి. ఈ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు మెరిట్ ఆధారంగా ఓపెన్ కేటగిరీలో కూడా పోటీ పడవచ్చు. దీనివల్ల కొన్నిసార్లు ఆయా వర్గాలకు నిర్దేశించిన శాతం కంటే ఎక్కువ మంది ఎంపికయ్యే అవకాశం ఉంటుంది.

హారిజాంటల్ రిజర్వేషన్: మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు, క్రీడాకారులు వంటి ప్రత్యేక కేటగిరీలకు కల్పించేది హారిజాంటల్ రిజర్వేషన్. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం, ఈ కేటగిరీలకు నిర్దిష్ట రోస్టర్ పాయింట్లు ఉండవు. మొత్తం నియామకాల్లో నిర్దేశిత శాతం (ఉదాహరణకు మహిళలకు 33.3%) ఉండేలా చూడటమే దీని ఉద్దేశం.

పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ ఈ విధానాన్ని ఒక బస్సు ఉదాహరణతో సులభంగా వివరించారు. "ఒక బస్సులో 100 మంది ప్రయాణికులను ఎక్కించాలనుకుంటే, అందులో 33 మంది మహిళలు తప్పనిసరిగా ఉండాలి. లైన్‌లో ఉన్నవారిని వరుసగా ఎక్కిస్తున్నప్పుడు, మొదటి 66 మందిలోనే 33 మంది మహిళలు ఉంటే, మిగతా సీట్లను లైన్ ప్రకారం భర్తీ చేస్తాం. ఒకవేళ అలా జరగకపోతే, 66 మంది తర్వాత లైన్‌ను ఆపి, చివర్లో ఉన్న మహిళలను ముందుకు పిలిచి బస్సు ఎక్కిస్తాం. అప్పుడు లైన్‌లో ముందున్న పురుషులు అన్యాయం జరిగిందంటే కుదరదు. ఎందుకంటే రిజర్వేషన్ విధానం అదే" అని ఆయన స్పష్టం చేశారు.

**జీవో 77 అమలు, సుప్రీంకోర్టు ఆదేశాలు**

గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా హారిజాంటల్ రిజర్వేషన్ కేటగిరీలకు వర్టికల్ విధానంలోనే రోస్టర్ పాయింట్లు కేటాయించేవారని, అయితే సుప్రీంకోర్టు పలు తీర్పులలో (అనిల్ గుప్తా కేసు, రాజేష్ కుమార్ దరియా కేసు) ఈ విధానం సరికాదని స్పష్టం చేసిందని అధికారులు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర నిబంధనలను మార్చేందుకు ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ సిఫార్సుల మేరకు 2023 ఆగస్టు 2న జీవో 77 జారీ చేయబడింది. ఈ జీవో ప్రకారమే మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు, క్రీడాకారుల కోటాను హారిజాంటల్ విధానంలో భర్తీ చేశారు. డీఎస్సీ-2024 ఈ జీవో తర్వాత జరిగిన మొదటి పెద్ద నియామక ప్రక్రియ కావడంతో, అభ్యర్థుల్లో గందరగోళం నెలకొందని వారు అభిప్రాయపడ్డారు.

**అభ్యర్థుల ఆరోపణలు - అధికారుల వివరణ**

గత కొద్దిరోజులుగా మీడియా, సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న సుమారు 26 కేసులను అధికారులు ఉదాహరణలుగా తీసుకుని వివరణ ఇచ్చారు.

కాల్ లెటర్ వచ్చినా ఉద్యోగం రాలేదు: కాల్ లెటర్ కేవలం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసమేనని, అది ఉద్యోగ నియామకానికి హామీ కాదని ప్రతి కాల్ లెటర్‌లో స్పష్టంగా పేర్కొన్నామని తెలిపారు. 1:1 పద్ధతిలో వెరిఫికేషన్‌కు పిలిచినప్పుడు, కొన్ని ప్రత్యేక కేటగిరీలలో (ఉదా: దివ్యాంగులు) అర్హులైన అభ్యర్థులు చివరి నిమిషంలో అందుబాటులోకి వస్తే, మెరిట్ జాబితాలో మార్పులు జరగడం సహజమని, దానివల్ల మొదట పిలిచిన వారికి అవకాశం కోల్పోయే పరిస్థితి రావచ్చని వివరించారు.

తక్కువ ర్యాంకు వారికి ఉద్యోగం: ఇది పూర్తిగా హారిజాంటల్ రిజర్వేషన్ అమలు వల్లే జరిగిందని స్పష్టం చేశారు. ఒక కేటగిరీలో (ఉదా: బీసీ-ఏ) మహిళా అభ్యర్థులు నిర్దేశిత సంఖ్యలో లేనప్పుడు, మెరిట్ జాబితాలో చివరన ఉన్న పురుష అభ్యర్థిని తొలగించి, ఆ కేటగిరీకి చెందిన మహిళా అభ్యర్థికి (ర్యాంకుతో సంబంధం లేకుండా) అవకాశం కల్పించడం జరిగిందన్నారు.

స్పోర్ట్స్ కోటా వివాదాలు: స్పోర్ట్స్ కోటా ఎంపిక ప్రక్రియను శాప్ ఎండీ వివరించారు.

సర్టిఫికెట్ల ప్రామాణికత: క్రీడా సర్టిఫికెట్లను ప్రభుత్వం కాకుండా, సంబంధిత క్రీడా సంఘాలు, సమాఖ్యలు జారీ చేస్తాయని, వాటి ప్రామాణికతను నిర్ధారించుకున్న తర్వాతే పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు.

ఆన్‌లైన్ దరఖాస్తే అంతిమం: అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఏ సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేశారో వాటిని మాత్రమే పరిగణనలోకి తీసుకున్నామని స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినా, ఆన్‌లైన్‌లో ఆ సర్టిఫికెట్‌ను అప్‌లోడ్ చేయని ఒక అభ్యర్థి కేసును ఉదాహరణగా చూపారు.ప్రాధాన్యతా క్రమం: జీవో 4 ప్రకారం ఒలింపిక్స్ నుంచి రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్ వరకు ప్రాధాన్యత ఉంటుందని, ఆ క్రమంలోనే ఎంపికలు జరిగాయని వివరించారు. టీమ్ ఈవెంట్ల కంటే వ్యక్తిగత ఈవెంట్లకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

## జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేష్

**మొదటిపేజీ తరువాయి**

మధ్యాహ్నం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు.

రమేష్ 2015 నుంచి పవన్ కల్యాణ్‌తో, జనసేన పార్టీతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సామాజిక వర్గాల మధ్య సఖ్యత, సోషల్ ఇంజినీరింగ్ అవసరమనే పవన్ ఆలోచనా విధానానికి ఆకర్షితులై ఆయనకు వెన్నుదన్నుగా నిలిచినట్లు పార్టీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

2019 ఎన్నికల్లో పార్టీకి ప్రతికూల ఫలితాలు వచ్చినప్పటికీ, రమేష్ పార్టీ సిద్ధాంతాలపై, పవన్ కల్యాణ్ నాయకత్వంపై పూర్తి విశ్వాసంతో నిలిచారని జనసేన తెలిపింది. ఎన్నో ఒత్తిళ్లు, సవాళ్లు ఎదురైనా పార్టీకి అండగా నిలిచిన వారికి కుల, మతాలు పరిగణనలోకి తీసుకోకుండా నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలనే సూత్రం ప్రకారమే ఈ ఎంపిక జరిగినట్లు స్పష్టం చేసింది. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచినందుకే ఆయనకు ఈ అవకాశం కల్పించినట్లు పార్టీ వర్గాలు వివరించాయి.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి**

కొంతకాలంగా పరారీలో ఉన్న ఆయనను తమిళనాడులోని కాంచీపురంలో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.గండిపేట, నార్సింగి ప్రాంతాల్లోని అత్యంత విలువైన ప్రభుత్వ భూములకు సంబంధించి నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు (జీవోలు) సృష్టించి, వాటి ద్వారా అక్రమంగా విక్రయించేందుకు బ్రహ్మనాయుడు, మరికొందరు ప్రయత్నించినట్లు ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. ఈ భారీ భూ కుంభకోణం విలువ రూ.1,500 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఇప్పటికే ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. వారిచ్చిన సమాచారంతో ఈ కుంభకోణంలో బ్రహ్మనాయుడి పాత్రపై దృష్టి సారించారు. అప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్న ఆయన కోసం గాలింపు చేపట్టి, చివరకు కాంచీపురంలో పట్టుకున్నారు. ఆయన్ను హైదరాబాద్‌కు తరలించి విచారించనున్నట్లు సమాచారం.

## దేశంలో కొందరు నిరాశావాదులు

**మొదటిపేజీ తరువాయి**

'గుజరాత్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అడ్రెస్ లేకుండా చేసారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట్ల కూడా వారి అవకతవకల పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల హిమాచల్ ప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఇందుకు ఉదాహరణ. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ ఆ పార్టీ దారుణమైన ఓటమి చవిచూసింది. కాంగ్రెస్ అవకతవకల పాలనను హిమాచల్ ప్రజలు తిప్పికొట్టారు. దీనికి ముందు హర్యానాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. పంజాబ్ ప్రజలు కూడా ఆ పార్టీకి స్పష్టమైన సందేశం ఇచ్చారు. అల్లకల్లోలంలో అవకాశాలు వెతుక్కోవడం అనే కాంగ్రెస్ రాజకీయం ఎప్పటికీ పనిచేయదు' అని మోదీ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అందుకే ముఖ్యమంత్రిని కూడా మార్చాల్సి వచ్చిందని ఇటీవల అక్కడ జరిగిన పరిణామలపై మోదీ వ్యాఖ్యానించారు. దేశ ప్రజలు తమ కలలు, ఆకాంక్షలను కార్యరూపంలోకి రావాలనే పట్టుదలతో ఉన్నారని, దేశ ప్రజల సమష్టి సంకల్పంతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఇటీవల కాలంలో అనేక సంక్షోభాలను ప్రపంచం ఎదుర్కొందని, తొలుత కోవిడ్ సంక్షోభం, ఆ తర్వాత ఇంధన సంక్షోభం కుదిపేసిందని అన్నారు. పెట్రోల్ ధరల్లో నిలకడ లేకపోవడం, సప్లయ్ చైన్స్ కుప్పకూలడం వంటివి చోటచేసుకున్నాయని, అయితే ప్రతి సంక్షోభాన్ని 140 కోట్ల మంది ప్రజలు సమష్టిగా ఎదుర్కోవడం తనకెంతో తృప్తినిచ్చిందని అన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా సూరత్‌లో రూ.18,800 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు.

## కోట్ల విలువైన ప్రభుత్వ భూముల్లో ఇందిరమ్మ ఇండ్లు

**మొదటిపేజీ తరువాయి**

కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాల్లో లక్ష ఇండ్లను నిర్మించి ఆ స్థలంలో వారి వాటాకు యజమానిని చేస్తూ పేదింటి ఆడబిడ్డలకు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై శుక్రవారం హైదరాబాద్ సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి క్యూర్ పరిధిలో లక్ష ఇండ్లకు, ఇతర ప్రాంతాల్లో 2.50 లక్షలు, మొత్తం 3.50 లక్షల ఇండ్లకు ఇప్పటికే పరిపాలనపరమైన అనుమతులు ఇచ్చినట్టు తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పేదల జీవన పరిస్థితులను, వారి ఉపాధి అవసరాలను ఏ మాత్రం పట్టించుకోకుండా హైదరాబాద్ నగరానికి 30-40 కిలోమీటర్ల దూరంలో అరకొరగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించిందని మంత్రి విమర్శించారు. ఇల్లు అనేది పేద కుటుంబానికి ఎంత అవసరమో, వారి జీవనోపాధి కూడా అంతే ముఖ్యమనే విషయాన్ని గత పాలకులు విస్మరించారని తప్పుపట్టారు.రోజువారీ కూలి పనులు, చిన్న వ్యాపారాలు, ఉపాధి అవకాశాలపై ఆధారపడే పేద కుటుంబాలు నగర శివార్లలో నిర్మించిన ఇళ్లకు వెళ్లలేకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి దూరమవడంతో పాటు పిల్లల విద్య, వైద్య సదుపాయాలు, రవాణా వంటి సమస్యలు ఎదురవడంతో అనేక కుటుంబాలు ఆ ఇళ్లలో నివసించడానికి ఆసక్తి చూపలేదని వివరించారు. ఫలితంగా ఆ గృహాలు ఖాళీగా, నిరుపయోగంగా మిగిలిపోయాయని చెప్పారు. ఇలాంటి తప్పిదాలను పునరావృతం చేయకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాల్లోనే గౌరవప్రదమైన జీవితం గడిపేలా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు. ఈ దిశగా విలువైన ప్రభుత్వ భూములను పేదల సంక్షేమం కోసం వినియోగిస్తూ లక్ష ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని మంత్రి వెల్లడించారు. ముఖ్యంగా పేద కుటుంబాల మహిళలకు సొంతింటిపై హక్కు కల్పించడం ద్వారా వారి ఆర్థిక, సామాజిక భద్రతను మరింత బలోపేతం చేయనున్నట్టు మంత్రి తెలిపారు. సొంత ఇల్లు మహిళ సాధికారతకు, కుటుంబ స్థిరత్వానికి, భవిష్యత్ తరాల అభివృద్ధికి బలమైన పునాది అవుతుందన్నారు. పేదల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారికి సౌకర్యవంతంగా ఉండేలా ఇండ్ల డిజైన్ లను రూపొందించాలనీ, ఇంటి నిర్మాణం కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణం ఉండేలా ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# జల హక్కులను కాపాడాలి


### కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణది కనిష్ట స్థాయి

### లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు (24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి

### తగిన నిధులు కేటాయించి పనులను పూర్తి చేయాలి :

### సీఎం రేవంత్‌రెడ్డికి మాజీమంత్రి హరీశ్‌రావు లేఖ

**హైదరాబాద్ జూన్ 05,(రిపబ్లిక్ న్యూస్ ):**



కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో తెలంగాణ జల హక్కులకు తీవ్ర ప్రమాదం ఏర్పడిందని బీఆర్‌ఎస్‌ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయకుండా జల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శు క్రవారం హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. ఎత్తిపోతల పంపుల నిర్వహణ విషయంలో ఈ ఏడాది ఏప్రిల్ ఏడున లేఖ రూపంలో బీఆర్ఎస్ చేసిన హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. అందువల్లే పంపులు దెబ్బతిని, కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో వైఫల్యం చెందిందని విమర్శించారు. తెలంగాణ జల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని పేర్కొన్నారు. కృష్ణా జలాల వినియోగంలో చారిత్రక కనిష్ట స్థాయికి తెలంగాణ దిగజారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ 74.90 శాతం వినియోగిస్తే, తెలంగాణ 25.10 శాతానికి పరిమితం అయ్యిందని వివరించారు. రైతులు, తాగునీటి అవసరాలు, పరిశ్రమల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదంలో పడేసిందని తెలిపారు. సోలార్ ఆధారిత విద్యుత్ విధానాలతో సాగునీటి రంగానికి ముప్పు అని పేర్కొన్నారు. అందుకే రైతు డిస్కం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని కోరారు. కాళేశ్వరం, దేవాదుల నిర్వహణకు తగిన నిధులు కేటాయించి పనులను పూర్తి చేయాలని తెలిపారు. తెలంగాణకు రావాల్సిన కృష్ణా, గోదావరి జలాల పూర్తి వినియోగం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయం, తాగునీరు, పరిశ్రమలు, విద్యుత్ ఉత్పత్తి తదితర రంగాలకు తగిన నీటి లభ్యతను నిర్ధారించాలని కోరారు.

# బే సిటీగా విశాఖ

**మొదటిపేజీ తరువాయి**

పెట్టుబడుల ఆకర్షణకు ఇదే మంచి తరుణమని బీచ్ వాటర్ స్పోర్ట్స్‌తో పాటు వినోదం కలిగించే వివిధ ప్రాజెక్టులను చేపడితేనే పెట్టుబడులు వస్తాయని చెప్పారు. విశాఖ జూ పార్క్‌ను ఆధునీకరించి పర్యాటకులను ఆకర్షించాలని, విశాఖలో ఎర్రమట్టి దిబ్బలు, బౌద్ధ క్షేత్రాలను అభివృద్ధి చేయాలని, రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి ప్రాజెక్టుతో పాటు పోలవరం ప్రాజెక్టు, పాపికొండలు వంటి పర్యాటక ప్రాంతాలు అదనపు ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు.నగరాల్లో టూరిజం ప్రాజెక్టుల చుట్టూ పారిశ్రామిక టౌన్‌షిప్‌లు అభివృద్ధి కావాల్సి ఉందన్నారు. కేంద్రంలోని నీతి అయోగ్ సమర్పించిన విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ (విఇఆర్) ప్రాజెక్టు నివేదికను ప్రజల్లో చర్చకు ఉంచాలని, విద్యార్థులు, మేధావుల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, మంత్రులు అచ్చెన్నాయుడు, డోలాశ్రీ బాలా వీరాంజనేయ స్వామి, విశాఖ జిల్లా ఎమ్మెల్యేలు, శ్రీకాకుళం నుంచి తూర్పు గోదావరి వరకూ తొమ్మిది జిల్లాల కలెక్టర్‌లు, విఇఆర్ కన్వీనర్లు, పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ యువరాజ్, రవాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, ఐటి శాఖ కార్యదర్శి భాస్కర్, విశాఖ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ పాల్గొన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం నేతలు ఉత్సాహంగా సైకిలెక్కారు. చంద్రబాబు సహా నేతలంతా సైకిల్ తొక్కి పర్యావరణాన్ని ప్రచారం చేశారు. విశాఖలో



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్సాహంగా సైకిల్ తొక్కారు. ఐదున్నర కిలో మీటర్ల దూరాన్ని 21 నిమిషాల 18 సెకండ్లలో చేరుకున్నారు. విశాఖ ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సీఎం సైకిల్ సవారీ చేశారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, పోలమాంబ గుడి, వాల్తేరు, బీచ్ రోడ్ మీదుగా నోవాటెల్‌కు ముఖ్యమంత్రి చేరుకున్నారు. ఎర్రటి ఎండ కాస్తున్నా ఉత్సాహంగా సైకిల్ తొక్కారు. సైకిల్ తొక్కుతూ ప్రజలకు అభివాదం చేసుకుంటూ సీఎం సైకిల్ ప్రయాణం సాగింది. సైకిల్ ర్యాలీలో సీఎం చంద్రబాబు వెంట జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు ఉన్నారు. శ్రీకాకుళంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, విజయవాడలో హోంమంత్రి అనిత కూడా సైకిలెక్కారు. విశాఖ ఏయూ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ మొక్కని నాటారు. తిరుమలలో గ్రీనరీ త్వరలో 90 శాతానికి చేరుకోబోతోందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. విశాఖ ఏయూలో మాత్రం కేవలం 25 శాతం మాత్రమే గ్రీనరీ ఉందని.. గ్రీనరీ పెంచేలా చర్యలు తీసుకోవాలని ఏయూ వీసీకి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. మొక్కలు బాగా పెంచిన వాళ్లకే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లంటూ చంద్రబాబు సరదా వ్యాఖ్యానించారు. ఆంధ్రా యూనివర్సిటీని ఆదర్శంగా తయారు చేయాలని అన్నారు. చరిత్ర గల యూనివర్సిటీ.. ఎంతోమంది నాయకులు, విద్యావేత్తలు, ప్రముఖులను అందించిందని తెలిపారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# నంద్యాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**పాములపాడు; జూన్ 5; రిపబ్లిక్ న్యూస్**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ాఎజూా-ఎజు=ణ సొసైటీ అధ్యక్షులు సురేష్ గారి ఆధ్వర్యంలో వీజూాహీూ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5 న ప్రపంచ అన్ని దేశాలలో జరుపుకుంటారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడం మరియు సమిష్టి చర్యలను ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశ్యం :పర్యావరణం అనేది మన చుట్టూ ఉన్న గాలి, నీరు, భూమి, మొక్కలు మరియు జంతువులను కలిగి ఉన్న సహజ వ్యవస్థ. జీవకోటి మనుగడకు పర్యావరణం మూలాధారం. అయితే, నేడు మానవ కార్యకలాపాల వల్ల ఈ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటోంది. కాలుష్యానికి గల కారణాలు: అడవుల విచక్షణారహిత నరికివేత, ప్లాస్టిక్ వాడకం, పారిశ్రామిక వ్యర్థాలు, మరియు వాహనాల నుంచి వచ్చే కాలుష్యం కారణంగా భూతాపం మరియు వాతావరణ మార్పులు పెరిగిపోతున్నాయి. ఇది మానవ ఆరోగ్యంతో పాటు సమస్త జీవకోటికి ముప్పుగా మారింది. మన కర్తవ్యం: ఈ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. విరివిగా మొక్కలు నాటాలి. నీటిని, విద్యుత్తును, పెట్రోలు ,డీజిల్ ఆదా చేయాలి. స్వచ్ఛమైన వాతావరణాన్ని కాపాడటానికి అందరూ భాగస్వామ్యం కావాలి: "పర్యావరణాన్ని కాపాడుకుంటే, అది మనల్ని కాపాడుకుంటుంది".



భావితరాలకు స్వచ్ఛమైన, పచ్చని భూమిని అందించడం మనందరి ప్రాథమిక కర్తవ్యం .ప్రపంచ పర్యావరణ దినోత్సవం – ప్రపంచ పర్యావరణ దినోత్సవం ను ప్రతి సంవత్సరం జూన్ 5 తేదిన జరుపుకుంటున్నాము. పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి అవసరమైన ప...: ప్రపంచ పర్యావరణ దినోత్సవం.. కొన్ని నిజాలు ప్రపంచ దేశాల ప్రభుత్వాలన్నీ రకరకాల కాలుష్యాలను సముద్రాల్లోకి పంపిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య ఉండనే ఉంది. ఇవి చాలనట్లు అధిక జనాభా సమస్య మరొకటి. నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం.. ఎప్పుడు ...5 , 2026 పర్యావరణం అనేది మన చుట్టూ ఉన్న సహజ వాతావరణం. ఇందులో గాలి, నీరు, భూమి, వృక్షజాతులు, జంతుజాలం, మానవులు భాగమై ఉన్నాయి. పర్యావరణం మన జీవనానికి ఆధారం. ప్రతి జీవికి అ...ప్రపంచ పర్యావరణ దినోత్సవం మనం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటాము? పర్యావరణం గురించి అవగాహన పెంచడానికి మరియు మానవ కార్యకలాపాల వల్ల కలిగే నష్టాలను నివారించడానికి జూన్ 5న ప్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం। ఐక్యరాజ్యసమితి 1973 నుండి ఏటా జూన్ 5న నిర్వహించ బడుతుంది, ప్రపంచ పర్యావరణ దినోత్సవం వాతావరణ మార్పులపై దృష్టి సారిస్తుంది–భూమి పంపుతున్న అత్యవసర సంకేతాలు మరియు మేము తిరిగి పంపడానికి ఎంచుకున్న సంకేతాలపై. యొక్క గ్లోబల్...పర్యావరణ కాలుష్యం పర్యావరణ కాలుష్యం అనేది ఒక దృగ్విషయం, ఇక్కడ సహజ పదార్థాలు ప్రమాదకరమైన అసహజ పదార్థాల ఉనికి ద్వారా భర్తీ చేయబడతాయి లేదా దెబ్బతిన్నాయి – ఇవి వ్యవస్థకు అసమతుల్యతను ...ప్రపంచ పర్యావరణ దినోత్సవం । మానవ అభివృద్ధి పేరుతో విచక్షణా రహితంగా చెట్ల నరికివేత, ప్లాస్టిక్ వినియోగం, పరిశ్రమల నుంచి వచ్చే విష వాయువులు, వ్యర్థాలతో భూతాపం పెరుగుతోంది. భూమి, వాయు, జల కాల... నేలతల్లిని రక్షించుకుందాం । ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంపై అందరికీ అవగాహన పెంచాలి. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెంపునకు కృషి చేయడం. ఈ కార్యక్రమంలో శ్రీనిధి హోటల్ యజమాని మరియు రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ సెక్రెటరీ రఘువీర్, బర్నబాస్, లక్ష్మీదేవి, అరుణ ,స్వాతి, రిక్వానంద రెడ్డి, శివరాం రెడ్డి, నార్ల ప్రకాశం , సుందర్, సుబ్బయ్య , జాన్, తేజోమయం మొదలగువారు పాల్గొన్నారు.

## రాంకో ఆధ్వర్యంలో ఉచిత సోలార్ ట్రైనింగ్ స్పోర్ట్స్



**బనగానపల్లె టౌన్, జూన్ 5, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పరిధిలోని కొలిమిగుంట్ల మండలంలోని రాంకో సిమెంట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఉచిత సోలార్ ట్రైనింగ్ కోర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. సోలార్ ప్యానెళ్ల శిక్షణ తరగతులు (కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు), బాహుబలి గులాబ్‌చంద్ ద్వారా ఏర్పాటు చేయడమైనది. రెండు నెల శిక్షణ పూర్తి అయిన తరువాత ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, ఏదైనా డిగ్రీ కలిగిన వారు అర్హులు అని తెలిపారు. మరిన్ని వివరాలకు 9182334165, 9398494461 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు నవచేతన యాప్ శిక్షణ

**చిన్నారుల అభివృద్ధి లోపాల గుర్తింపునకు ఏఐ ఆధారిత స్క్రీనింగ్**

**నాణ్యమైన సేవల అందింపులో సాంకేతికత కీలకం -సీడీపీఓ ఉమా శంకరమ్మ వ్యాఖ్య**




**అనంతపురం రూరల్, జూన్ 05,( రిపబ్లిక్ న్యూస్):** చిన్నారుల ఎదుగుదల, అభివృద్ధి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో తగిన చర్యలు చేపట్టేందుకు అంగన్వాడీ కార్యకర్తలకు నవచేతన యాప్, ఏఐ ఎనేబుల్డ్ ఈసీడీ స్క్రీనింగ్‌పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అనంతపురం రూరల్ ప్రాజెక్టు పరిధిలోని కక్కలపల్లి కేకే కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం రూరల్ ప్రాజెక్టు సీడీపీఓ పి. ఉమా శంకరమ్మ మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధిలో ఏర్పడే లోపాలను ముందస్తుగా గుర్తించేందుకు ఏఐ ఆధారిత ఈసీడీ స్క్రీనింగ్ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. శిక్షణ కార్యక్రమంలో రూరల్ సెక్టార్ సూపర్వైజర్లు లావణ్య, జ్యోతి, నాగరత్నమ్మ, కె. హేమలతతో పాటు నోడల్ అధికారి వనజాక్షి పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలకు నవచేతన యాప్ వినియోగ విధానం, చిన్నారుల అభివృద్ధి అంచనా ప్రక్రియ, డేటా నమోదు, ఏఐ ఎనేబుల్డ్ ఈసీడీ స్క్రీనింగ్ నిర్వహణ, నివేదికల తయారీ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. చిన్నారుల ఎదుగుదలలో లోపాలను వేగంగా గుర్తించి తక్షణ చర్యలు తీసుకునేందుకు నవచేతన యాప్ సమర్థవంతంగా ఉపయోగపడుతుందని వివరించారు. ఈ శిక్షణ ద్వారా కార్యకర్తలు డిజిటల్ సాంకేతికతను సమర్థంగా వినియోగించి చిన్నారుల అభివృద్ధి పర్యవేక్షణను మరింత మెరుగుపరచగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడులో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**-మొక్కలు నాటిన అధికారులు, నాయకులు.**

**పాములపాడు జూన్ 5 రిపబ్లిక్ న్యూస్:-** మండల కేంద్రమైన పాములపాడులోని, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఆవరణలో, మరియు ఏపీ మోడల్ స్కూల్ ఆవరణలో అనంత అరణ్య ఐడన్ సిటీ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీడీవో ఎన్. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో-బి.జయంతి, హార్ట్ ఫుల్ ఫౌండేషన్ ప్రతినిధులు, టిడిపి నాయకులతో కలిసి మొక్కలు నాటి, నీళ్లు పోయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో-ఎన్. చంద్రశేఖర్, తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఏపీఓ-బి.జయంతి, ఎన్జీవో ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ "మా నామ్ కా ఏక్ పేడ్ గాట్నా హై" అంటే అమ్మ పేరు పైన ఒక మొక్క నాటే కార్యక్రమం అన్నమాట అది అన్నారు. నదులు, వాగులు, వంకలు లు కేవలం నీటి వనరులు మాత్రమే కాకుండా జీవ వైవిధ్యానికి, వ్యవసాయానికి, తాగునీటి అవసరాలకు, పర్యావరణ సమతుల్యతకు మూలాధారాలని అన్నారు.



నదులు, వాగులు, వంకలు స్వచ్ఛతగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం, ప్రకృతి ఆరోగ్యం సురక్షితంగా ఉంటాయని అన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రకృతితో మమేకమవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతాభావం పెరుగుతుందని చెప్పారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, కాలుష్యం, నిర్లక్ష్య వైఖరి కారణంగా అనేక జల వనరులు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు నదులు, చెరువులు, కాలువలను పరిశుభ్రంగా ఉంచేందుకు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. చెట్లు నాటడం, నీటిని పొదుపుగా వినియోగించడం, జల వనరులను సంరక్షించడం, పర్యావరణ హిత జీవన విధానాలను అలవర్చుకోవడం ద్వారా భావితరాలకు మెరుగైన నివాసయోగ్యమైన భూమిని అందించగలమని పేర్కొన్నారు. నది ఆరోగ్యంగా ఉంటేనే ప్రకృతి ఆరోగ్యంగా ఉంటుంది... ప్రకృతి ఆరోగ్యంగా ఉంటేనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మద్దూరు తిమ్మారెడ్డి, ఎర్రగూడూరు హరినాథ రెడ్డి, పాములపాడు సొసైటీ చైర్మన్ సి.గోవిందు, ఇస్కాల ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఈసి–గౌస్, టిఏ లు– ఫయాజ్, స్వాములు, ఈఓఆర్డి–సులోచన, పంచాయతీ కార్యదర్శి– క్రాంతి కుమార్, వీఆర్వో–శివన్న, ఫీల్డ్ అసిస్టెంట్ లింగస్వామి, హార్ట్ ఫుల్ ఫౌండేషన్ ఎన్జీవో ప్రతినిధులు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర, మేటీలు, శ్రామికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని వామపక్ష పార్టీల డిమాండ్




**కర్నూలు ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**కర్నూలునగరంలో రాష్ట్ర సమితి పిలుపు మేరకు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని మరియు పెంచాలని ఆలోచన విరమించుకోవాలని కర్నూల్ నగరంలో 29వ వార్డు లో రామచంద్ర నగర్ రామకృష్ణ నగర్ కస్తూరి నగర్ లావణ్య నగర్ గుత్తి పెట్రోల్ బంకు విధ ఏరియాలలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రచార ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగినది, ఈ సందర్భంగా సిపిఐ కర్నూల్ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు సిపిఎం నగర నాయకులు ఏసు మాట్లాడుతూ,ప్రజలారా మే నెలలో కేవలం 11 రోజుల్లో మోడీగారి ప్రభుత్వం నాలుగు సార్లు డీజల్, పెట్రోల్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరచింది. మే 15న పెట్రోల్, డిజిల్పై లీటర్ కు రూ.3లు, మే 19న 90 పైసలు, 23న పెట్రోల్పై 87 పైసలు, డిజిల్పై 91 పైసలు, 25న పెట్రోల్పై 86 పైసలు, డీజిల్పై 83 పైసలు పెంచింది. వాణిజ్య గ్యాస్ ధరను భారీగా పెంచి చిరు వ్యాపారుల జీవితాలను వీధుల్లోకి నెట్టింది. ఇంతటితో ఈ భారాల మోత ఆగిందనుకుంటే పొరపాటే. లీటర్ పెట్రోల్, డిజిల్పై రూ.30 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి అనిబిజెపి కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలను ఉ పసంహరించుకోవాలని జూన్ 9న కర్నూలు నగరంలో జరుగు రాస్తారోకోను జయప్రదం చేయాలనిఅన్నారు ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీ పట్టణ నాయకులు చీ రామాంజనేయులు గిడ్డయ్య చారి లక్ష్మయ్య మద్దిలేటి అనిల్ మద్దిలేటి నబిసా నరసింహులు బడే సాహెబ్ జమాలుద్దీన్ మొదలగు వారు పాల్గొన్నారు

## నన్నూరు గ్రామ రైతుకుఎద్దుల బండి కి ఢీకొట్టిన ఆటోరైతు మృతి

**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామానికి చెందిన రైతు సొనాయికల రామచంద్రుడు (70) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, రామచంద్రుడు శుక్రవారం ఉదయం తన పొలంలో వ్యవసాయ పనులు ముగించుకుని ఎద్దుల బండిపై ఇంటికి బయలుదేరాడు. నన్నూరు సమీపంలోని నర్సరీ వద్ద ప్రధాన రహదారిపై వెళ్తుండగా వెనుక నుంచి అధిక వేగంతో వచ్చిన కన్నమడకల గ్రామానికి చెందిన ఆటో ఎద్దుల బండిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామచంద్రుడు ఎద్దుల బండి నుంచి ఎగిరిపడి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో ఆయన కాళ్లు, చేతులు విరిగిపోయాయి. స్థానికులు వెంటనే అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంగా, అతివేగంగా వాహనం నడపడం వల్లే ఈ ఘటన జరిగిందని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆరోపించారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు బాధ్యుడైన ఆటో డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని వారు పోలీసులను కోరారు. ఈ ఘటనతో నన్నూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రైతు రామచంద్రుడు మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

## పాణ్యం మండలం లో వైఎస్సార్సీపీ నిరసన.

**పాణ్యం ప్రతినిధి,జూన్,5ప్రజా రిపబ్లిక్ న్యూస్,** టౌన్ లోని దివంగత నేత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టో, సూపర్ సిక్స్ హామీల ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.
కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ
కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పటికీ అమలు కాలేదని కాటసాని రామభూపాల్ రెడ్డి విమర్శించారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, 50 ఏళ్లకే పెన్షన్ వంటి ప్రధాన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం జొన్నల కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని విమర్శించారు. సూపర్ సిక్స్




సూపర్ హిట్ అని చెప్పుకునే నాయకులు ప్రజల మధ్యకు వెళ్లి అడిగితే అసలు నిజం తెలుస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కలిసి ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు ఓట్లు వేశారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని ఆరోపించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కాకుండా బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ గా మారిందని ఎద్దేవా చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలోనే రైతులు, మహిళలు, పేదలకు సంక్షేమ ఫలాలు అందాయని గుర్తు చేశారు,
50 ఇళ్లకు ఒక వాలంటీర్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు ఇంటి వద్దే సేవలు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ గారిదేనని అన్నారు, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ప్రజలను మోసం చేసిన వారికి తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని కాటసాని రామభూపాల్ రెడ్డి హెచ్చరించారు,
త్వరలో టిడిపి నాయకులు సైకిల్ యాత్ర చేస్తారు ప్రజలు వారిని ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రశ్నించాలని తెలిపిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి
ఈ కార్యక్రమంలో పాణ్యం మండల నాయకులు, అనుబంధ విభాగాలలో వివిధ హోదాలలో ఉన్నవారు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**రంగుల కోడింగ్ విధానంపై శానిటేషన్ సిబ్బందికి శిక్షణ సంక్రమణ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించిన అధికారులు**









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 5)**
గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బందికి బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి పరిశుభ్రత, సంక్రమణ నియంత్రణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యర్థాల వర్గీకరణపై అధికారులకు చెందిన వైద్య బృందం సిబ్బందికి సమగ్రంగా వివరాలు అందించింది. పసుపు డబ్బాలో శరీర అవశేషాలు, రక్తంతో కలుషితమైన వ్యర్థాలు వేయాలని సూచించగా, ఎరుపు డబ్బాలో ప్లాస్టిక్ బయోమెడికల్ వ్యర్థాలు వేయాలని తెలిపారు. అలాగే తెలుపు డబ్బాలో సూదులు, ఇతర పదునైన వస్తువులు వేయాలని, నీలం డబ్బాలో గాజు వ్యర్థాలు వేయాలని వివరించారు. అదేవిధంగా తెలుపు రంగు షార్ప్స్ కంటైనర్‌లో 1 శాతం హైపోక్లోరైట్ ద్రావణం ఉండేలా చూసుకోవాలని అధికారులు సూచించారు. తరువాత శానిటేషన్ సిబ్బందిని ఒక్కొక్కరిని పిలిచి వివిధ వ్యర్థాలను చూపించి వాటిని ఏ రంగు డబ్బాలో వేయాలో ప్రశ్నిస్తూ వారి అవగాహనను పరీక్షించారు. విధులు నిర్వహించే సమయంలో ముఖం, ముక్కు, కళ్లను చేతులతో తాకరాదని, పని పూర్తయిన తరువాత చేతులను శుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని సూచనలు ఇచ్చారు.
బయోమెడికల్ వ్యర్థాల సక్రమ నిర్వహణ ద్వారా సంక్రమణ వ్యాధులను నివారించవచ్చని, వ్యక్తిగత భద్రతా పరికరాల వినియోగం తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు. ఆసుపత్రి పరిశుభ్రత కోసం ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీ.ఎస్.ఆర్.ఎం.ఓ డాక్టర్ పి. పద్మజ, డిప్యూటీ సీ.ఎస్.ఆర్.ఎం.ఓ డాక్టర్ వి. పద్మజ, అడ్మినిస్ట్రేషన్ అధికారి డాక్టర్ ఎం.వి. కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్లు సావిత్రి భాయ్, శ్రీ గౌరి, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్స్ టి. సంపత్‌తో పాటు వైద్య అధికారులు, శానిటేషన్ సూపర్‌వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మస్తానమ్మ మృతికి ఘన నివాళులు

**అనంతపురం / ఉరవకొండ క్రైమ్,జూన్ 05, ( రిపబ్లిక్ న్యూస్):**




ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలంలోని పీసీ పెద్ద ప్యాపిలి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకుడు డి. మాబు సాబ్ తల్లి డి. మస్తానమ్మ ఆకస్మిక మృతి పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మృతి చెందిన విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు శుక్రవారం ఆమె నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు వై. విశ్వేశ్వర్ రెడ్డి, వై. ప్రణయ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు మస్తానమ్మ భౌతికకాయాన్ని సందర్శించారు. బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు డిష్ సురేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కిష్ట బీమా రమేష్, వీర విజయ్ నాయక్, నబీ రసూల్ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మస్తానమ్మ మరణం కుటుంబానికి, పార్టీకి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. మాబు సాబ్ కుటుంబం ఎన్నో ఏళ్లుగా ప్రజాసేవలో ముందుండి పనిచేస్తోందని, అలాంటి కుటుంబానికి ఈ సమయంలో అందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మస్తానమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

**సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**అనంతపురం/ గుంతకల్, జూన్ :05 (రిపబ్లిక్ న్యూస్)**



ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గం దాదాపు 20 మందికి గాను 5,72,849 రూపాయల అందించడం జరిగినది. గుంతకల్ నియోజకవర్గం లో మొత్తం దాదాపుగా 848 మంది గాను 5 కోట్ల 73 లక్షల రూపాయలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు సూర్య ప్రతాప్, మహిళా నాయకురాలు పత్తి హిమబిందు, గుత్తి పట్టణ అధ్యక్షుడు ఎంకె చౌదరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీనివాసులు, రైటర్ రామకృష్ణ, ఎస్ ఎం భాష, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్**

**శ్రీ సత్యసాయి / కదిరి, జూన్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):**



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన " అమ్మ పేరుతో ఒక మొక్క " పిలుపు మేరకు శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని బంగారు లక్ష్మణ్ కాలనీలో విస్తృతంగా మొక్కలు నాటారు. వార్డు నంబర్8, బూత్ నంబర్81 పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుడిసె దేవానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కను నాటి పెంచాలని పిలుపునిచ్చారు. మొక్కలు మనిషి మనుగడకు ఆధారమని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే చెట్ల పెంపకంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇదగొట్టు శ్రీనివాసులు, జిల్లా మహిళా కార్యదర్శి ఎల్లమ్మ, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి చరణ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొని పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# "ఏక్ పేడ్ మా కే నామ్" థీమ్‌తో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**చాపిరేవుల టోల్ ప్లాజా వద్ద మొక్కల నాటకం పచ్చని భవిష్యత్తుకు సంకల్పం**










**నంద్యాల బ్యూరో, జూన్ 05 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఏక్ పేడ్ మా కే నామ్"థీమ్‌తో కడప ఆధ్వర్యంలోని భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ , రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌వే ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా చాపిరేవుల టోల్ ప్లాజా ఆవరణలో విస్తృత స్థాయిలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించాయి. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు పచ్చదనాన్ని విస్తరించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎస్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ హెడ్ మదన్ మోహన్ మాట్లాడుతూ, చెట్లు ప్రకృతి మానవాళికి ప్రసాదించిన అమూల్యమైన వరమని, భూమిపై జీవవైవిధ్య పరిరక్షణకు, మానవ మనుగడకు అవి అత్యంత అవసరమని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు వంటి సవాళ్లను ఎదుర్కోవడంలో చెట్ల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దానిని బాధ్యతగా సంరక్షించడం ద్వారా పచ్చని మరియు ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని తెలిపారు. భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. ఎస్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు కీలకమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. వర్షపాతం పెరుగుదల, భూగర్భ జలాల సంరక్షణ, కాలుష్య నియంత్రణ, జీవవైవిధ్య పరిరక్షణ వంటి అనేక అంశాల్లో చెట్ల ప్రాధాన్యత ఎంతో గొప్పదని వివరించారు. మొక్కలు నాటడాన్ని కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా జీవితాంతం కొనసాగే సామాజిక ఉద్యమంగా మలచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ (టెక్నికల్) రాజ్ కమల్, హార్టికల్చరిస్ట్ శ్రీమతి నిహారిక, అధికారులు, సిబ్బంది, ఎస్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటి వాటి సంరక్షణకు సంకల్పించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పిలుపు ఇచ్చారు.

# చెట్ల పచ్చదనం .. కంటికి ఆహ్లాదం

**చెట్లు ప్రసాదించే మంచిగాలి .. ఆరోగ్యానికి మూలం - మొక్కలే జీవనాధారం .. ఎన్జీఓ ఆధ్వర్యంలో ర్యాలీ**







**అనంతపురం / పెద్దవడుగూరు, జూన్ 05,(రిపబ్లిక్ న్యూస్ ):**
ఇంటిముందు ఒక మొక్క నాటి గ్రామాలలో పచ్చదనం పరచుకుంటే చూసేందుకు ఎంతో ఆహ్లాదంగా ఉంటుందని, చెట్లనుండి వచ్చే స్వచ్ఛమైన గాలి అనారోగ్యం సోకకుండా కాపాడుతుందని స్థానిక ఎస్సై. ఆంజనేయులు, ఏపీఓ విజయభారతి, సాంఘిక సంక్షేమ శాఖవార్డెన్లు ఉమాదేవి, సంజీవరాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దవడుగూరులో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని సుమంత్ ఎన్విరాన్మెంటల్ రూరల్ అగ్రికల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తో పాటు పలువురు గ్రామప్రజలు పాల్గొని పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు.

**అటవీ సంపదను విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలి**

పర్యావరణ పరి రక్షణ కోసం అటవీ సంపద పెంచాలని, విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని, తద్వారా కేవలం మనుషులకే కాక ఇతర ప్రాణులకు సైతం మేలు జరుగుతుందని వారు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక సంక్షేమ శాఖ వసతిగృహంలో మొక్కలు నాటారు. అదే విధంగా ఇతర వ్యర్థపదార్థాలతో పాటు భూమిలో కుళ్లిపోని ప్లాస్టిక్ వాతావరణానికి ముప్పు తెస్తుందని,భూగర్భ జలాలకు ఆటంకంగా మారుతుందని తెలిపారు. వాతావరణంలో ఉష్ణోగ్రత ను పెంచే ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడం ప్రజల బాధ్యత అని హితవుపలికారు.

**ప్లాస్టిక్ మన మనుగడకు చాలా ప్రమాదం**

సుమంత్ ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు

వై. రామాంజనేయులు మాట్లాడుతూ భూమిపై ఉష్ణోగ్రతలు పెరిగి, వర్షాభావం ఏర్పడేందుకు కారణమైన ప్లాస్టిక్ మన మనుగడకు చాలా ప్రమాదమని హెచ్చరించారు. కార్యక్రమాల్లో పలువురు సహా స్వచంద సంస్థ జన చైతన్య ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, వివేకానంద యువజన సంఘం నాయకులు సూర్యనారాయణ, నల్లబోతుల రంగనాథ్ ఉపాధి హామీ సిబ్బంది శ్రీనివాసులు, మిథున్ ,మహిళలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓర్వకల్లు మండలంలో ఘనంగా ప్రపంచ పర్యావరణం దినోత్సవం

**22 గ్రామాల్లో**

**2500 ల మొక్కలు**

**ఎంపీడీవో నాగ అనసూయ**

**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం రోజున ఓర్వకల్లు మండల ఎంపీడీవో నాగ అనసూయ మాట్లాడుతూప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఓర్వకల్లు మండలంలో మొత్తము 2500లమొక్కలు ఉపాధి హామీ కూలీలతో కలిసి నాటడం జరిగినది 22 గ్రామ పంచాయతీలలో ప్రతి గ్రామంలోని మొక్కలు నాటడం జరిగింది, అలాగే ప్రకృతి మాతకు హాని తలపెడితే ఏకంగా మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది,తస్మాత్ జాగ్రత్త,ఈ రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం,ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని ప్రకృతి మాతకు జరుగుతున్న హానిని అరికట్టి,వాటి పరిరక్షణకు పాటుపడవలసిన తక్షణ కర్తవ్యం ప్రతి యొక్క మానవాళిపై ఎంతైనా వుంది. ఎందుకంటే ప్రకృతికి,మానవాళికి అవినాభావ సంబంధం వుంది. అది ఎంత దగ్గర సంబంధం అంటే మనిషి ప్రకృతిలో పుడతాడు,ప్రకృతితో ఆడుతూ పాడుతూ పెరుగుతాడు,ప్రకృతిని ఉపయోగించుకుంటూ ఎదుగుతాడు. చివరకు తన స్వార్థం కోసం ప్రకృతిని నాశనం చేసేందుకు సైతం సిద్ధపడతాడు. అందుకే ఈ పర్యావరణ దినోత్సవం రోజున ప్రపంచ దేశాలన్నీ ఓ చోట సమావేశమై భూమికి కలుగుతున్న రకరకాల కాలుష్యాలను తగ్గించడానికి చేపట్టవలసిన చర్యల గురించి చర్చలు జరిపి,నష్ట నివారణకు చేయాల్సిన కార్యక్రమాల పట్ల తీర్మానాలు కూడా చేస్తాయి, భూతాపాన్ని తగ్గించే అవగాహన కార్యక్రమాలు సైతం జరుపుతారు. అందులో భాగంగా ఈ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల్లో విద్యార్థులకు ఈ రోజు ప్రాధాన్యాన్ని ఉపాధ్యాయులు వివరిస్తారు. విద్యార్థుల చేత మొక్కలు నాటించడం,ప్లాస్టిక్ రహిత సమాజ అవశ్యకతను వారికి వివరించడం చేస్తారు. అంతేకాదు పర్యావరణ పరిరక్షణకై ప్రజలలో అవగాహన పెంచడం మరియు సమిష్టి భాధ్యతను ప్రోత్సహించడం. ఇందులో భాగంగా గ్లోబల్ వార్మింగ్, కాలుష్యం,అడవుల నరికివేత మరియు జీవన వైవిధ్య నష్టం వంటి తీవ్రమైన పర్యావరణ సమస్యల గురించి ప్రజలకు తెలియజేస్తారు. అదేమాదిరి ప్రభుత్వాలు, వ్యాపారులు మరియు సామాన్య ప్రజలు పర్యావరణ అనుకూల విధానాలు అవలంభించేలా ప్రేరేపించడం. అలాగే సహజ వనరులను విచక్షణరహితంగా వాడకుండా,సుస్థిర అభివృద్ధిని సాధించి రాబోయే తరాలకు ఒక ఆరోగ్యకరమైన భూమిని అందించడం. ఇక ప్రకృతి మాతను పువ్వుల్లో పెట్టుకొని చూసుకోవాల్సిన మానవాళి తమ దుర్బుద్ధి,దురాశతో ప్రకృతి మాతకు హాని చేసేందుకు పూనుకుంటుండటం అత్యంత దురదృష్టకరం. అన్నింటికి మించి భూమికి విపరీతమైన హానీ చేస్తున్నది ఎవరయ్యా అంటే ఇంకెవ్వరూ మన మనవాళే అనే మాట అక్షర సత్యం. ప్రపంచదేశాల ప్రభుత్వాలు ఏకంగా రకరకాల కాలుష్యాలను సముద్రంలోకి పంపిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వ్యర్థాలు సమస్య ఉండనే వుంది. ఇటీవల కొన్ని పేరొందిన సంస్థలు జరిపిన సర్వేల్లో చివరకు ఎవరెస్ట్ శిఖరం కూడా ప్లాస్టిక్ వ్యర్తాలతో నిండిపోయిందని పక్కా సమాచారం. అదేలాగంటే పర్వతారోహకులు సైతం తామేమి తక్కువ తినలేదు అన్నట్లుగా ఆహారపదార్థాలు











ఉంచిన ప్లాస్టిక్ కంటైనర్లు తమతో తీసుకెళ్లి అక్కడే వదిలేసి రావడంతో ఈ అనర్థం సంభవిస్తున్నది.
ఏదిఏమైన నానాటికీ పెరుగుతున్న జనాభా కారణంగా పల్లెలు,పట్టణాలు అనే తేడా లేకుండా సిమెంట్ రోడ్లు,తారు రోడ్లతో మట్టి అన్నదే కనుమరుగై పోయి,భూమిలోకి వర్షపు నీరు ఇంకే అవసరమే లేకుండా పోయింది. అదేమాదిరి పెరిగిన జనాభాకు అనుగుణంగా ఇళ్ళు నిర్మించడం కోసం చెట్లన్నీ నరికివేస్తున్నారు. కాదేది కవితకు అనర్హం అన్నట్లుగా చివరకు పంటపొలాలు కూడా ఇళ్ల స్థలాలుగా మారిపోతుంటే భూతాపం పెరగక ఏమవుతుంది. ఒకవైపు ఏమో ఎండలు పెరిగిపోతున్నాయి,వేడి పెరుగుతుంది అంటున్నారే కానీ దానికి కారణం,బాద్యులు ఎవరు? మనం కాదా!అదేలాగంటే పదిమంది నివసించే ప్రదేశంలో 100 మందికి పైగా వుంటున్నారు. పైగా భూగర్భ జలాలన్నీ తోడేస్తున్నారు, తద్వారా భూతాపం పెరిగిపోతున్నది. ఏమైనా విచ్చలవిడిగా వాడుతున్న ప్లాస్టిక్ భూతం పర్యావరణానికి చేసే హాని అంతా ఇంతా కాదు. ఇలా ఎవరికీ వారు ' నేనొక్కడినే పడేస్తే' ఏమవుతుందిలే! ' అని అనుకుంటూ శాయశక్తుల పర్యావరణానికి తీరని హాని చేస్తున్నారు. అన్నింటికీ మించి ' నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని సమాజాన్ని ' అని ఓ సినీకవి అన్నట్లుగా ఒకరిని ప్రశ్నించే ముందు మనల్ని మనం సంస్కరించుకోవాలి. అందులో భాగంగా కొన్ని ప్రత్యేక నివారణ చర్యలు చేపట్టడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు మనవంతు కర్తవ్యాన్ని ప్రతి మానవాళి నిర్వర్తించి తీరాలి. అప్పుడే ప్లాస్టిక్ రహిత సమాజం మనముందు సాక్షాత్కరిస్తుంది. అదేమాదిరి ఈ భూమిపై మనుగడ సాగిస్తున్న పర్యావరణానికి ఎలాంటి ముప్పు వాటిల్లకుండా,యావత్తు మానవాళి జీవితాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిత్య కళ్యాణం పచ్చ తోరణంలా,మూడు పువ్వులు ఆరు కాయలుగా మరో పది కాలాల పాటు అత్యంత దిగ్విజయంగా సాగాలంటే మాత్రం ప్రకృతిమాతకు ఎలాంటి కీడు జరుగకుండా ప్రతి మానవాళి కూడా తన వంతుగా ఓ యుద్ధప్రాతిపదికన అవిరళకృషి సల్పే తరుణం ఆసన్నమైంది. ప్రకృతిమాత నీకు శతకోటి వందనాలు – పొరపాటున నీకు ముప్పు తలపెడితే మా అమూల్యమైన మానవాళి జీవితాలు అదొగతిపాలు అవ్వడం తథ్యం. కాబట్టి ఎలాంటి పరిస్థితుల్లో ఆరు నూరైన నూరు ఆరైనా,ఇటు పొద్దు అటు పొడిచిన తమ మనుగడ ప్రశ్నార్థకం కాకుండా ఉండాలంటే మాత్రం నూటికి నూరుపాళ్ళు యావత్తు మానవాళి పర్యావరణ పరిరక్షకులుగా మారక తప్పని పరిస్థితిని ప్రస్తుతం మనంతకు మనం చేజేతులారా కొని తెచ్చుకున్నాం అనడంలో ఎలాంటి సందేహం లేదు. వృక్షో రక్షతి రక్షిత ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధి అధికారులు స్వర్ణ గ్రామ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది ఏపీఓ ఈసీ టిఏలు ఎఫ్ఏ లు గ్రామాల నాయకులు పాల్గొనడం జరిగింది

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## కాటసాని రామభూపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసినఓర్వకల్లు మండల

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఎద్దుల ప్రవీణ్ కుమార్ రెడ్డి

**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఓర్వకల్లు మండల అధ్యక్షులుగా నియమితులైన ఎద్దుల ప్రవీణ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డిని మరియు యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.తమపై నమ్మకం ఉంచి పార్టీ కీలక బాధ్యతలు అప్పగించినందుకు అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి



అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. నాయకుల సమిష్టి కృషితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాశిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,పాణ్యం నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షుడు శివ కృష్ణారెడ్డి ,శంకర్ రెడ్డి,ఎంపిటిసి ఉస్మాన్ బాషా,కృష్ణ రెడ్డి, నాగలింగేశ్వర్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి,గోవిందు రెడ్డి,గోపాల్ రెడ్డి, యోగేశ్వర రెడ్డి, జెల్ల ప్రవీణ్ ,అల్లాస్వామి,బషీర్,పూడిచర్ల శేసిదర్ రెడ్డి ,కాంతయ్య , అబ్రహం,హరి కృష్ణ ,రాజు,దిలీప్,ఉదయ్,వంశీ, మరియు ఓర్వకల్లు యువకులు తదితరులు పాల్గొన్నారు

# రైతు సేవా కేంద్రాల్లో అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉంచాలి

**90 శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు ఇవ్వాలి - రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి. చిన్నప్ప యాదవ్**

**అనంతపురం / యాడికి వ్యవసాయం,**
**జూన్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతు సేవా కేంద్రాల్లో పత్తి, వేరుశనగ, కంది, పెసర, అలసంద, ఉలవ, సజ్జ, రాగి, కొర్ర, జొన్న, మొక్కజొన్న తదితర అన్ని రకాల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి. చిన్నప్ప యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం యాడికి మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రాన్ని జిల్లా అధ్యక్షుడు డి. చిన్నప్ప యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు యాదవ్, తాడిపత్రి నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి ఓబిరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి రఫీ పరిశీలించారు.

**నకిలీ విత్తనాల కారణంగా రైతులు నష్టపోతున్నారు**

ఈ సందర్భంగా చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతు సేవా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, రైతులు సాగుకు



సిద్ధమవుతున్న తరుణంలో అవసరమైన అన్ని రకాల విత్తనాలను తక్షణమే నిల్వ ఉంచాలని అన్నారు. వేరుశనగ, పత్తి విత్తనాలతో పాటు చిరుధాన్యాల విత్తనాలను కూడా వ్యవసాయ శాఖ ద్వారా 90 శాతం సబ్సిడీపై రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.

నాణ్యమైన విత్తనాలు సరిపడా అందుబాటులో ఉంచాలని, గతంలో నకిలీ విత్తనాల కారణంగా నష్టపోయిన రైతులకు ఇప్పటికీ తగిన పరిహారం అందలేదని పేర్కొన్నారు. వరుసగా పంట నష్టాలు, సకాలంలో వర్షాలు కురవకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

**ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**

ఎరువులు, పురుగుమందులను 90 శాతం సబ్సిడీతో అందించడంతో పాటు విత్తన శుద్ధి మందులను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వ ప్రకటిత మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని, “అన్నదాత సుఖీభవ“ పథకం కింద ప్రతి రైతుకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతుల రుణాలను ఒకేసారి మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఎండిపోయిన ఉద్యాన పంటల రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో రైతులు నాగేంద్ర, నరసింహులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు

**రోగులకు వరంగా మారిన రోబోటిక్ శస్త్రచికిత్స తక్కువ నొప్పి, వేగవంతమైన కోలుకునే ప్రక్రియ**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 5)**

క్యాన్సర్ చికిత్సలో గత దశాబ్దంలో గణనీయమైన విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ మరియు రోబోటిక్ సర్జన్ డాక్టర్ రాజేష్ గౌడ్ తెలిపారు.

ఆధునిక రోబోటిక్ సర్జరీ, ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఇమేజింగ్ వ్యవస్థల వల్ల క్యాన్సర్ ఆపరేషన్లు మరింత సురక్షితంగా, ఖచ్చితంగా మారాయని ఆయన పేర్కొన్నారు. కేవలం 8 మిల్లీమీటర్ల చిన్న రంధ్రాల ద్వారా త్రీడీ విజన్ సహాయంతో శస్త్రచికిత్సలు నిర్వహించడంతో రోగులకు నొప్పి, రక్తస్రావం గణనీయంగా తగ్గుతున్నట్లు వివరించారు.

ముఖ్యంగా మహిళల్లో వచ్చే గర్భాశయ, అండాశయ క్యాన్సర్లకు ఈ విధానం ద్వారా చికిత్స చేసినప్పుడు 24 గంటల్లోనే డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు.




అలాగే రొమ్ము క్యాన్సర్ చికిత్సలో ప్రత్యేక డై ఇంజెక్షన్‌తో సెంటినెల్ లింఫ్ నోడ్స్‌ను మాత్రమే లక్ష్యంగా తీసివేయడం వల్ల దుష్ప్రభావాలు తగ్గుతున్నాయని చెప్పారు.

కిడ్నీ, బ్లాడర్, ప్రోస్టేట్, అడ్రినల్ క్యాన్సర్లలో కూడా నాడీ వ్యవస్థకు హాని లేకుండా అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో శస్త్రచికిత్సలు సాధ్యమవుతున్నాయని ఆయన వివరించారు. కిడ్నీ క్యాన్సర్లలో మొత్తం కిడ్నీని తీసేయాల్సిన అవసరం లేకుండా ట్యూమర్ మాత్రమే తొలగించే అవకాశాలు పెరిగాయని తెలిపారు.

పేగు క్యాన్సర్ (కోలోరెక్టల్ క్యాన్సర్) చికిత్సలో స్మార్ట్ స్టాప్లర్ టెక్నాలజీ ద్వారా శాశ్వత స్టోమా అవసరం లేకుండా పేగులను సురక్షితంగా కలిపే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. అలాగే ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలు కూడా చిన్న కోతలతోనే పూర్తి చేయడం సాధ్యమవుతోందని తెలిపారు.

ఫైర్‌ఫ్లై ఇమేజింగ్ వంటి ఆధునిక సాంకేతికతతో క్యాన్సర్ కణాలు స్పష్టంగా కనిపించడంతో అవి ఖచ్చితంగా తొలగించగలుగుతున్నామని చెప్పారు. ఈ ఆధునిక వైద్య విధానాల వల్ల ఆసుపత్రి రోజుల సంఖ్య తగ్గి, రోగుల ఆర్థిక, మానసిక ఒత్తిడి తగ్గుతుందని డాక్టర్ రాజేష్ గౌడ్ వెల్లడించారు.

“క్యాన్సర్‌ను కేవలం నయం చేయడం మాత్రమే కాకుండా, రోగి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కూడా ఆధునిక శస్త్రచికిత్సల ప్రధాన లక్ష్యం” అని ఆయన స్పష్టం చేశారు.

# జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం

# జిల్లాలో 4.62 లక్షల మంది పాల్గొనేలా లక్ష్యం

**యోగాంధ్ర భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశాలు**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 5)**

జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగాంధ్ర భాగస్వామ్యంతో జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి జిల్లా అధికారులను ఆదేశించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రజలందరూ యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆమె సూచించారు.

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, యోగా అసోసియేషన్ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ఏర్పాట్లపై పలు సూచనలు జారీ చేశారు.

జిల్లాలో 200 మంది మాస్టర్ యోగా ట్రైనర్లకు ఈ నెల 6, 7 తేదీల్లో జిల్లా కేంద్రంలో 10 మంది యోగా గురువులచే శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం వీరు 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మండల కేంద్రాల్లో 11,400 మంది యోగా ట్రైనర్లకు శిక్షణ అందిస్తారని చెప్పారు. ఈ ట్రైనర్లు గ్రామస్థాయిలో ప్రజలకు యోగా శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ విధంగా మొత్తం 4 లక్షల 62 వేల మంది యోగా కార్యక్రమంలో పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు.

జిల్లా వ్యాప్తంగా దేవాలయాలు సహా 6 ప్రధాన ప్రదేశాల్లో 500 మంది పాల్గొనేలా యోగా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పర్యాటక ప్రాంతం ఓర్వకల్లు వద్ద ఈ నెల 17న, కర్నూలు కొండారెడ్డి బురుజుపై 18న యోగా ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు.

థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాల్లో భాగంగా 500 మంది పారిశుద్ధ్య కార్మికులతో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. వివిధ విభాగాల్లో యోగా పోటీలు కూడా నిర్వహించాలని సూచించారు. జూన్ 21న కర్నూలులో వెయ్యికి పైగా ప్రజలు పాల్గొనే ప్రధాన యోగా కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మిగిలిన ప్రజలు రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామస్థాయిలో ఎక్కడివారు అక్కడే యోగా కార్యక్రమాలు నిర్వహించేలా సమన్వయం చేయాలని అధికారులను ఆదేశించారు. మాస్టర్ ట్రైనర్ల నుంచి గ్రామస్థాయి ప్రజల వరకు అందరినీ అనుసంధానం చేయాలని స్పష్టం చేశారు.యోగ కార్యక్రమాల కోసం అవసరమైన స్థలాలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో సెట్కూర్ సీఈఓ వేణుగోపాల్ విధివిధానాలు, అధికారుల బాధ్యతలను వివరించారు. యోగాంధ్ర నోడల్ అధికారి డాక్టర్ అమర్నాథ్, జడ్పీ సీఈఓ వెంకటరమణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, యోగా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పందిల్లపల్లిలో పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమం

**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 5 రిపబ్లిక్ న్యూస్**



మండలంలోని పందిల్లపల్లి గ్రామంలో పోలీసులు శుక్రవారం పర్యటించి గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామంలో ఎవరైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడుతున్నా, పేకాటలు, కోడిపందాలు నిర్వహిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మహిళలు, బాలికల భద్రతకు పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ఆడపిల్లలను వేధించే వారు, అసభ్యంగా ప్రవర్తించే వారిని ఉపేక్షించబోమని, అలాంటి ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.అదేవిధంగా రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రజల సహకారంతో నేరరహిత గ్రామంగా పొందల్లపల్లిని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విష సర్పం కాటేసిన వ్యక్తికి అస్వస్థత

**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 05 రిపబ్లిక్ న్యూస్**

విషసర్పం కాటేసిన వ్యక్తి అస్వస్థతకు గురైన సంఘటన శుక్రవారం చౌడేపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. బస్టాండ్ లోని ఓ చిల్లర దుకాణాన్ని నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యం కుమారుడు శబరిష్ (32) దుకాణంలో ఉండగా నాగుపాము కాటేసింది. గుర్తించిన స్థానికులు అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో పుంగనూరుకు వైద్యులు సిఫారసు చేశారు. కాగా విష సర్పాన్ని దుకాణంలోనే పట్టుకొని అడవిలో వదిలివేశారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 05 రిపబ్లిక్ న్యూస్**

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఫారెస్ట్ అధికారులు అనిల్ కుమార్ ఇంద్రాణిలో అన్నారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎఫ్ ఆర్ ఓ థామస్ సుకుమార్ ఆదేశాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారు చేపట్టారు పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే అనేక సమస్యలు వస్తాయని ఆయన అన్నారు మనిషి జీవితం ప్రకృతితో ముడిపడి ఉంటుందని అందరూ చెట్లను నాటి వాటి సంరక్షణ బాధ్యతను సైతం తీసుకోవాలని వారు అన్నారు అదేవిధంగా అడవులలో చెట్లను నరకరాదని నరకడం వల్ల వచ్చే అనర్థాలను వివరించారు అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు పలువురు రైతులకు సీడ్ బాల్స్ ను అందించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు గఫూర్ మస్తాన్ డిటి దొరస్వామి రెవిన్యూ ఎంపీడీవో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిప్పగిరి లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం





**చిప్పగిరి, జూన్, 5,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి స్థానిక జూనియర్ కాలేజ్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ ఎంపీడీవో అల్లా బకాస్, ఏపీఓ జుబేర్ అహ్మద్, ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, ఎస్సై సి. వెంకట నరసింహులు, పాల్గొన్నారు, ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణం కాపాడాలని కోరారు, కుందన గుర్తి గ్రామంలో మండల కన్వీనర్ పర్యవరణ దినోత్సవం సందర్భంగా మొక్కలను నాటారు, ఆయన మాట్లాడుతూ తల్లి పేరు పై ప్రతి ఒక్కరు మొక్కను నాటాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సచివాలయ డిప్యూటీ ఎంపీటీవో శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు ,పంచాయతీ సెక్రెటరీ సిసింద్రీ, టీఏ మారుతి, ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్, వైకుంఠం వెంకటేష్ ,మాజీ సర్పంచ్ దాసరి గోవిందరాజులు, దేవక్క గారి జయన్న, బర్మే లక్ష్మీనారాయణ జనార్దన్ స్వామి, బోగేస్ స్వామి ,కొండ రాము ,అశోక్ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చిప్పగిరి నుండి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గా జూటూరు మారయ్య, మండల కన్వీనర్ గా ఉనేబాద్ మల్లికార్జున

**చిప్పగిరి, జూన్, 5,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి నుండి నూతన రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా జూటూరు మారయ్య ,మండల కన్వీనర్ గా ఉనేబాద్ మల్లికార్జున ,నూతన పదవులు పొందారు, శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి పార్టీ అభివృద్ధి మా లక్ష్యమని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పార్టీ ఆదేశాల మేరకు అందరం కలుపుకొని పోయి కార్యక్రమాలు విజయవంతం చేస్తామని తెలిపారు,





# ఉపాధి శ్రామికులకు పనిముట్లు ఇవ్వాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం**



**బండి ఆత్మకూరు, జూన్ 5, (రిపబ్లిక్ న్యూస్ ):-** ఉపాధి శ్రామికులకు ప్రభుత్వం పనిముట్లు అందజేయాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు దేవిడ్ బృందం బండి ఆత్మకూరు మండలం, కడమ కాలువ గ్రామంలో ఉపాధి శ్రామికుల పని ప్రదేశానికి వెళ్లి క్షేత్రస్థాయిలో ఉపాధి శ్రామికులకు అందుతున్న మౌలిక వసతులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఉపాధి శ్రామికుల పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించక పోవడంతో శ్రామికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా ఫేషియల్ యాప్ తో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.పని ఒక చోట పేస్ యాప్ మరోచోట తీసుకోవాల్సి వస్తుందన్నారు. పనిచేసిన తర్వాత కూడా రెండో ఫోటో కోసం మళ్లీ గంటల తరబడి వేచి ఉండాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పని ఇక్కడ జరిగితే అక్కడే మస్టర్లో హాజరు వేయాలన్నారు. పేస్ యాప్ వలన శ్రామికులకు టయానికి ఫోటో వస్తుందో లేదో అని టెన్షన్ తో బీపీలు, షుగర్ లు పెరుగుతున్నాయి రోగాల బారిన పడుతున్నారు, తక్షణమే పేస్ యాప్ రద్దు చేయాలి, నాలుగు గంటల తర్వాత రెండో పూటను రద్దు చేయాలి, 2005 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారంగానే కొలతలు ప్రకారంగా పని కల్పించాలి వారు డిమాండ్ చేశారు. 15 రోజులకు ఒకసారి వేతనాలు ఇవ్వాలి, 15 రోజులకు ఒకసారి కొలతలు కొలిచే ప్లే స్లిప్పులు ఇవ్వాలి, ప్రతి గ్రూప్ కు మెటీరియల్ పేమెంట్ ద్వారా గడ్డపార, పికాసి,చలికా వంటి పనిముట్లు ఇవ్వాలనీ కోరారు.100 రోజులు అయిపోయిన ప్రతి జాబ్ కార్డుకి 25 రోజులు పని దినాలు కల్పించి కేంద్రమే 90శాతం నిధులు ఇవ్వాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధి కొనసాగించాలన్నారు.జీ,రామ్,జీ బిల్లును రద్దు చేయాలన్నారు. ఈ బిల్లు పాలకులకు, కార్పొరేట్లకు జేబులు నింపే బిల్లు అని మండిపడ్డారు. శ్రామికుల పొట్టకొట్టే బిల్లు అన్నారు. బిజెపి ప్రవేశపెట్టిన కొత్త బిల్లు రద్దుకై ఉపాధి శ్రామికులు, మేటీలు, గ్రామీణ సన్న, చిన్న రైతులు, మేధావులు, కళాకారులు, యువత, కార్మికులు, విద్యార్థులు, కౌలు రైతులు, ఐక్య ఉద్యమాలకు సన్నద్ధమై బిల్లు రద్దు చేసేవరకు పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జమాల్ వలి, రమాదేవి, బాలయ్య, చెన్నయ్య, సంతోషమ్మ, లక్ష్మీదేవి, సమీరా తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ ప్రపంచ పర్యావరణ దినోత్సవం

## మొక్కలు నాటండి... కాలుష్యాన్ని నివారించండి.

**డిప్యూటీ తహసిల్దార్ సూర్యనారాయణ**

**అనంతపురం/ గుత్తి, జూన్ :05( రిపబ్లిక్ న్యూస్)**




గుత్తి మండలం కొత్తపేట గ్రామ పరిధిలోని అంతర్జాతీయ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉదయ్ ఎన్విరాన్‌మెంటల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు నరసింహులు. వర్షా ఎన్విరాన్‌మెంటల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ సూర్యనారాయణ,ఎంపీడీవో టు నరసింహారెడ్డి, గేట్స్ కాలేజ్ కరెస్పాండెంట్ పద్మావతమ్మ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి. మొక్కలు నాటకపోవడంతో వాయు. ధ్వని. నీరు కాలుష్యం పెరిగి అనేక రకాల అనారోగ్యాలకు గురికావడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటండి కాలుష్యాన్ని నివారించడం మన బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు నరసింహులు ఎంపీటీసీ నారాయణస్వామి లక్ష్మీనారాయణ సూరి సుధాకర్ ప్రహల్ నాథ్ రెడ్డి, నాగేంద్ర, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచకపోతే భవిష్యత్‌కు ముప్పు

**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి -ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



**అనంతపురం ప్రతినిధి, జూన్ 05,(రిపబ్లిక్ న్యూస్ ):** మొక్కలు పెంచకపోతే భవిష్యత్‌లో తీవ్ర పర్యావరణ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని హెచ్ఎల్సీ కాలనీలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ జస్వంత్‌రావు, అధికారులు, విద్యార్థినులు, టీడీపీ నాయకులతో కలిసి మొక్కలు నాటారు.

**మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణపై కూడా దృష్టి పెట్టాలి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏడాది ఉష్ణోగ్రతలు పెరుగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరింత తీవ్ర ఎండలు నమోదయ్యే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని గుర్తుచేశారు. రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యం కారణంగా వాతావరణంలో కార్బన్‌డైఆక్సైడ్ స్థాయులు కూడా అధికమవుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితిని నియంత్రించేందుకు మొక్కల పెంపకమే శాశ్వత పరిష్కారమన్నారు.కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. నాటిన మొక్కలను కనీసం ఆరు నెలలపాటు పరిరక్షిస్తేనే అవి చెట్లుగా ఎదిగి పర్యావరణానికి ఉపయోగపడతాయని తెలిపారు. మొక్కలు నాటి వదిలేయడం వల్ల ఆశించిన ఫలితాలు రావని అన్నారు.

**వాహనాల రద్దీ కారణంగా కాలుష్యం ఎక్కువగా ఉంటోంది**

రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా పచ్చదనం పెంపుపై దృష్టి సారించారని చెప్పారు. జిల్లాలో కోటి మొక్కలు నాటాలనే లక్ష్యంతో కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో జనాభా, వాహనాల రద్దీ కారణంగా కాలుష్యం ఎక్కువగా ఉంటోందని, అందుకే విస్తృత స్థాయిలో మొక్కల నాటకం చేపడుతున్నట్లు వివరించారు.పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ వన్నూరప్ప, కో-క్లస్టర్ ఇన్‌చార్జ్ బోయ పవన్‌కుమార్, యూనిట్ ఇన్‌చార్జ్ టైలర్ శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షుడు కడ్డీల సీనా, శివాలయం చైర్మన్ నరేంద్ర చౌదరి, సింగవరం రవి, నెట్టెం బాలకృష్ణ, రామసుబ్బయ్యతో పాటు బూత్ ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు మెడికల్ కాలేజీలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**వైద్యులు, విద్యార్థులు కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ**








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 5)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు మెడికల్ కాలేజీలో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా వైద్యులు, వైద్య విద్యార్థులు కలిసి మెడికల్ కాలేజీ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ కట్టుబాటును వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం, పర్యావరణ హిత జీవన విధానాలను అలవాటు చేసుకోవాలని సూచించారు.కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిశుభ్రమైన పర్యావరణం ప్రజల ఆరోగ్యానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు ఆరోగ్య అవగాహనతో పాటు పర్యావరణ పరిరక్షణపై కూడా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు.కార్యక్రమం అనంతరం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ వైద్యులతో సమావేశమై అభివృద్ధి పనులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య విద్యార్థులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపుతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శాంతినగర్‌లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కమిషనర్ చల్లా ఓబులేసు 20 వేల మొక్కల సంరక్షణకు స్థానికుల భాగస్వామ్యం**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 5)** పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి మొక్కల పెంపకమే ప్రధాన మార్గమని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని 21వ వార్డు శాంతినగర్‌లో మొక్కలు నాటిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలను స్థానికులకే అప్పగిస్తూ సంరక్షణ పత్రాలపై సంతకాలు చేయించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే హరితవనం విస్తరణకు ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.



నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ నగరంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. వర్షాకాలం తొలి దశలోనే 20 వేల మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతలను స్థానికులకు అప్పగిస్తున్నట్లు చెప్పారు. మొక్కల పెంపకంతో పాటు వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యమని అన్నారు.



ప్రతి కాలనీ, పార్కు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ కృష్ణలత, హార్టికల్చర్ ఏడీ ప్రతాప్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ బూత్ స్థాయి బలోపేతానికి విస్తృత సమావేశం

**25వ వార్డు నుంచి 46వ వార్డు వరకు బూత్ ఏజెంట్లు, లతో**

**సమీక్ష నిర్వహించిన ఎస్వీ మోహన్ రెడ్డి, ఎస్వీ విజయ మనోహరి పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 5)** కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 25వ వార్డు నుంచి 46వ వార్డు వరకు బూత్ ఏజెంట్లు, లతో వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని కర్నూలు వైఎస్ఆర్సీపీ అసెంబ్లీ ఇంచార్జ్, జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి మరియు రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి నేతృత్వంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, బూత్ స్థాయిలో కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. రాబోయే రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాల్సిన అవసరాన్ని నాయకత్వం వివరించింది.




ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ సిద్ధాంతాలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్‌లో పార్టీకి బలమైన పునాది ఏర్పడేలా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం కొనసాగిస్తూ



ప్రజల పక్షాన నిలబడాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఎస్వీ విజయ మనోహరి మాట్లాడుతూ మహిళలు, యువత పార్టీకి బలమైన అండగా నిలవాలని సూచించారు. బూత్ స్థాయి నుంచే ప్రజల సమస్యలపై స్పందిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆమె కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# కర్నూలు జిల్లాలో “నెట్ జీరో హెల్దీ క్యాంపస్” ద్వారా పర్యావరణ పరిరక్షణకు బలమైన అడుగులు

**విద్యార్థులకు ఆరోగ్యకరమైన, పచ్చదనంతో కూడిన వాతావరణం లక్ష్యం జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 5)** “నెట్ జీరో హెల్దీ క్యాంపస్” కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వెల్దుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో “అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటింగ్” కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ డా.ఏ.సిరి, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఇ. శ్యామ్ బాబు కలిసి మామిడి, నేరేడు మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా విద్యాసంస్థలను “నెట్ జీరో హెల్దీ క్యాంపస్‌లు”గా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు తమ విద్యుత్ అవసరాలను సోలార్ ద్వారా స్వయంగా తీర్చుకోవడం, వ్యర్థాలను రీసైకిల్ చేయడం,



పచ్చదనం పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ “నెట్ జీరో వేస్ట్” కార్యక్రమం కింద రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో సోలార్ ప్యానెల్స్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, కంపోస్ట్ పిట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే “అనంత అరణ్య” కార్యక్రమం ద్వారా సుమారు 1600 రకాల మొక్కలు, హెర్బ్స్, ష్రబ్స్‌ను నాటి పాఠశాలలను చిన్న అరణ్యాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు.

జిల్లాలో ప్రస్తుతం 6 శాతం అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచే లక్ష్యంతో ఈ ఏడాది 45 లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. ఒకే రోజు లక్ష మొక్కలు నాటడం జరిగిందని చెప్పారు. ప్రతి విద్యార్థికి మొక్క అందజేసి వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టుతున్నట్లు వెల్లడించారు.

నగరంలో రోజుకు 200 టన్నుల ఘన వ్యర్థాల నిర్వహణకు కంపోస్టింగ్, రీసైక్లింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, 15 మెగావాట్ల “వేస్ట్ టు వెల్త్” ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని కలెక్టర్ పేర్కొన్నారు.

పత్తికొండ ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు, యువత పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. చెట్ల నరికివేత కారణంగా వర్షపాతం మార్పులు చోటుచేసుకుంటున్నాయని, భవిష్యత్ తరాల కోసం ప్రకృతిని కాపాడాల్సిన అవసరం ఉందని తెలిపారు.

కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డ్వామా పిడి నరసింహ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ రమణ రెడ్డి, డ్వామా ఏపిడి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా కోర్టులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన న్యాయవాదులు




**ఆందోల్ ప్రతినిధి జూన్ 5 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో అడ్వకేట్ స్ కోర్ట్ సిబ్బందితో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా అడ్వకేట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీ వారోత్సవాలను ఘనంగా నిర్వహి నిర్వహించడంలో భాగంగా ప్రతి భారతీయుడు తమ తల్లి మరియు భూమాత గౌరవార్థం ఒక మొక్కను నాటామని ప్రోత్సహించే ఒక హృదయపూర్వక దేశవ్యాప్త పర్యావరణ ఉద్యమం లాగా అందరూ చేపట్టాలని ఇది మాతృత్వంలోని పోషణ స్ఫూర్తిని ప్రకృతి యొక్క జీవనధార శక్తితో అనుసంధానించి మరింత పచ్చని గ్రహాన్ని పెంపొందుతూ అందరూ ఆయురారోగ్యాలతో ఉండేందుకు చాలా దోహదపడుతుందని ఆయన అన్నారు మొక్కలు నాటుతున్నప్పుడు మీ అమ్మ ప్రేమను త్యాగాలను గౌరవించడానికి ఒక్క క్షణం కేటాయించాలని ఆయన హితవ్ పలికారు మానవాళి మనుగడకు మొక్కలే జీవన దారాలు అనే నినాదంతో ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకునే విధానంలో భవిష్యత్తులో వృక్షాలుగా ఎదిగేందుకు అటవీ సంపద సంరక్షణ జీవవైవిద్యం పరిరక్షణ వన్యప్రాణుల రక్షణకు సంబంధించిన అంశాలపై కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతూ ఆయన మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్స్ మరియు అడ్వకేట్ స్ రత్నాకర్ ఎన్ మల్కేశం ఎన్ క్రిషన్ బుచ్చయ్య గారెల్ల భాస్కర్ ఎన్ సుధాకర్ బార్ బాయ్ బీరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కూలీగా మారిన సర్పంచ్

### వారితో కలిసి భోజనం చేసిన సర్పంచ్ సాయి కిరణ్




**ఆందోల్ ప్రతినిధి జూన్ 5 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
నేరడిగుంట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహిస్తున్న కూలీలకు గ్రామ సర్పంచ్ సాయి కిరణ్ స్వయంగా భోజన ఏర్పాట్లు చేశారు. గ్రామాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న కూలీల పట్ల గౌరవం, అభిమానం వ్యక్తం చేస్తూ వారికి భోజనం అందించడమే కాకుండా వారితో కలిసి కూర్చుని భోజనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయి కిరణ్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి కూలీల కృషి ఎంతో కీలకమని, వారి శ్రమ వల్లే గ్రామంలో అభివృద్ధి పనులు విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. కూలీలతో కలిసి భోజనం చేయడం ద్వారా వారితో తన అనుబంధాన్ని పంచుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండాడ ఈశ్వర్, వార్డు సభ్యులు పాల్గొని కూలీలకు భోజనం వడ్డించారు. సర్పంచ్ తమతో కలిసి భోజనం చేయడంపై కూలీలు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని సర్పంచ్ సాయి కిరణ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## వేగంగా ధాన్యం కొనుగోలు జరగాలి

### పక్కగా జనగణన జరగాలి -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 5 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
వేగంగా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సింగ్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , జన గణనను డిఎంసిఎస్, డిఎస్ఓ, ఆర్డిఓ, తాహాసిల్దార్, జన గణన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. అత్యంత వేగంగా ధాన్యం కొనుగోలు జరగాలని, ధాన్యం పూర్తి అయిన కేంద్రాల్లోని సిబ్బంది, వాహనాలు , వస్తు సామాగ్రిని, హమాలిలను ధాన్యం నిలువ ఉన్న కేంద్రాల్లో పని చేయించాలన్నారు. మిల్లులో అతి త్వరగా ధాన్యం అన్లోడింగ్ జరగాలని అధికారులను ఆదేశించారు. జన గణన పక్కగా చేయాలన్నారు.
జన గణన లో ప్రజల యొక్క సమాచారం పక్కగా నమోదు చేసి ఆన్లైన్ ఆప్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోళ్లు స్పీడప్ కావాలి

### ---అదనపు కలెక్టర్ నగేష్





**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 5 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**జొన్నల కొనుగోళ్లు స్పీడప్ చేయాలని, వరి ధాన్యం అన్లోడింగ్ త్వరగా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. శుక్రవారం రామాయంపేట మండలంలోని వ్యవసాయ మార్కెట్ గోదాములు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. జొన్నల కొనుగోళ్లు స్పీడప్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. జొన్నల కొనుగోళ్లలో ప్రభుత్వ ఆదేశాలు పాటించాలని, జొన్న రైతుల అకౌంట్లో చెల్లింపులు సక్రమంగా చేయాలన్నారు. వరి ధాన్యం అన్లోడింగ్ త్వరగా జరగాలని లారీలను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ , అధికారులు పాల్గొన్నారు

# మెదక్ అర్బన్ ఫారెస్ట్ పార్కుల గొప్పతనాన్ని పర్యాటకుల కు ప్రాచుర్యం కల్పించాలి

**మెదక్ ఫారెస్ట్ ను టూరిస్ట్ హబ్ గా రూపొందించాలి -జిల్లావ్యాప్తంగా గ్రీన్ యాక్షన్ ప్లాన్ తయారీకి పటిష్ట ప్రణాళిక**

**ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్ - 200 చెట్లతో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం ప్రారంభోత్సవం - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 5 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామం వన్ యోజన అటవీ పార్కు నందు నిర్వహించిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్). హైదరాబాదు నుండి రత్నాకర్, డి ఎఫ్ ఓ జోజి, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వేణు, సంబంధిత ఎఫ్ ఆర్ ఓ ,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, యాదగిరి, శర్మ రాజశేఖర్ సర్పంచ్ యాదగిరి, ఉపసర్పంచ్ ప్రసాద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. అనంతరం అటవీ శాఖ ఏర్పాటు పర్యావరణ పరిరక్షణపై జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రకారం జిల్లాలో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏక్ పెడ్ మా కే నామ్' ప్రతి భారతీయుడిని తమ తల్లి మరియు భూమాత గౌరవార్థం ఒక మొక్కను నాటమని ప్రోత్సహించే ఒక హృదయపూర్వక దేశవ్యాప్త పర్యావరణ ఉద్యమం. అన్నారు. ఇది మాతృత్వంలోని పోషణ స్ఫూర్తిని, ప్రకృతి యొక్క జీవనాధార శక్తితో అనుసంధానించి, మరింత పచ్చని గ్రహాన్ని పెంపొందుతుంది అన్నారు. మొక్కలు నాటుతున్నప్పుడు, మీ అమ్మ ప్రేమను, త్యాగాలను గౌరవించడానికి ఒక్క క్షణం కేటాయించాలని హితవు పలికారు.
మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారాల అనే నినాదంతో ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద ఒక మొక్క నాటినీ సంరక్షించి భవిష్యత్తులో వృక్షాలుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. అటవీ సంపద సంరక్షణ, జీవ వైవిధ్యం పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణకు సంబంధించి అంశాలపై విద్యార్థి దశ నుండే తెలుసుకోవాలన్నారు.
జిల్లాలో 24% అటవీ సంపద ఉందని ,జిల్లాలో నర్సాపూర్, వడియారం, పరికిబండ, మనోరాబాద్ అర్బన్ ఫారెస్ట్ పార్కులను హైలెట్ చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ఫారెస్ట్ కు పిల్లలకు ప్రత్యేక టూర్ అరేంజ్ చేసి వారందరికీ జిల్లాలో అటవీ సంపద ఫారెస్ట్ పార్కులు మొక్కల వల్ల భావితరాలకు ఉపయోగం సంబంధిత విషయాలపై అవగాహన కల్పించాలన్నారు.
జిల్లాలో అటవీ సంపదను పరిరక్షించడంలో అటవీశాఖ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. భవిష్యత్ తరాలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేలా అడవులను సంరక్షించేందుకు ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నారని వివరించారు.
జిల్లాస్థాయి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా అర్బన్ ఫారెస్ట్ పార్కుల పర్యాటకులకు ప్రాచుర్యం పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రత్నాక జోహారీ మాట్లాడుతూ.. జిల్లాలో వరల్డ్ ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని మానవాళి మనుగడకు చెట్లే ప్రతిరూపంగా ఉంటాయన్నారు విశాఖపట్నంలో సునామీ ఏర్పడినప్పుడు చెట్లు ఉన్న ప్రాంతాలలో దాని యొక్క తాకిడి చాలా తక్కువ మొత్తంలో ఉన్నది అంటే చెట్ల యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవాలన్నారు.
గ్రామీణ అభివృద్ధి శాఖ అటవీ శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు జిల్లా అధికారులు ,ప్రజా ప్రతినిధులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అందోల్ జోగిపేట పురపాలక సంఘము సమావేశం

### కమిషనర్ పురపాలక సంఘము



**ఆందోల్ ప్రతినిధి జూన్ 5 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
ఈరోజు ఏర్పాటు చేసిన సాధారణ సర్వ సభ్య సమావేశము చైర్మన్ కృష్ణారెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో పట్టణములో చేపట్టవలసిన వివిధ అభివృద్ధి పనులపై చర్చించడం జరిగింది, రానున్న వర్షాకాలన్నీ దృష్టిలో ఉంచుకొని సీజనాల వ్యాధులు రాకుండా తీసుకోవలసిన చర్యలు మరియు వివిధ వార్డులలో అత్యవసరంగా చెప్పట్టవలసిన అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ సి. హెచ్. తిరుపతి గారు వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ గారు కౌన్సిల్ సభ్యులు, కో అప్షన్ సభ్యులు-ూా. జుజు. శ్రీకాంత్ గారు టౌన్ ప్లానింగ్ అధికారి నిహాల్ రెడ్డి గారు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధి శాఖ లక్ష్యాలను సాధించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్






**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 5 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
శుక్రవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతన మహిళ సంఘాల నమోదు, శ్రీనిధి లోన్స్,ధాన్యం కొనుగోళ్లు,ఇందిరా మహిళా చీరల పంపిణీ,గోదాములు, వ్యవసాయ ఉత్పత్తులు, సోలార్ పంపు సెట్లు, పెట్రోల్ బంకులు, చేయూత పింఛన్ల లో లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు, అడిషనల్ గ్రామీణ అభివృద్ధి అధికారి సరస్వతి, శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి





**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 5( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
నేడు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారు శివ్వంపేట మండలంలోని నవాబ్‌పేట గ్రామం మరియు చిలిపిచెడు మండలంలోని గౌతపూర్ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులను అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు.
ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహణ**

**న్యాయమూర్తి ఎం.హేమలత, జూనియర్ సివిల్ జడ్జి కమ్ చైర్మన్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్**



**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 5 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మెదక్ జిల్లా నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో మొక్కలు నాటి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని
ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎం. హేమలత మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించేందుకు కంకణబద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. మొక్కలు పెరిగి వృక్షాలుగా మారడం ద్వారా మానవాళికి అవసరమైన ప్రాణవాయువును అందిస్తాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయని తెలిపారు. అలాగే, వృక్ష సంపద పెరగడం వల్ల సకాలంలో వర్షాలు కురిసి వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని, పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ ద్వారానే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు ఇతర అధికారులు పాల్గొని ముందుగా న్యాయమూర్తి ఎం హేమలత మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో......... పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యత

**1508 వినతుల్లో 857 సమస్యలకు పరిష్కారం**


**త్రాగునీరు, కల్వర్టులు, శ్మశాన వాటికల రహదారులకు తక్షణ నిధులు**

**రూ.10 కోట్ల అభివృద్ధి పనులకు అంచనాలు..**

**రూ.3.05 కోట్ల పనులకు శాంక్షన్**

**పీజీఆర్ఎస్ ద్వారా ఏళ్ల నాటి భూ సమస్యలకు పరిష్కారం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







**నంద్యాల బ్యూరో, జూన్ 05 (రిపబ్లిక్ న్యూస్):** ప్రజల నుండి స్వీకరించే ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, జాప్యానికి తావులేకుండా పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ 11 కల్వర్టులు, ఒక కాంపౌండ్ వాల్, ఒక గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు మొత్తం రూ.2.34 కోట్ల వ్యయంతో పరిపాలనా మంజూరులు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటు కోసం రూ.71 లక్షల వ్యయంతో పనులు చేపట్టేందుకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), హౌసింగ్, రెవెన్యూ తదితర శాఖల పరిధిలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి మొత్తం 160 మంది లబ్ధిదారులకు సాంక్షన్ ఆర్డర్లు, ఎండార్స్మెంట్లు అందజేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. పూర్తి చేసిన పనులకు ఎండార్స్మెంట్లు, కొత్తగా మంజూరైన పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

### 1508 వినతుల్లో 857 సమస్యలకు పరిష్కారం

గత మూడు వారాల్లో మొత్తం 1508 వినతులు అందగా, వాటిలో 857 సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని, మిగిలిన 651 వినతులు చట్టపరమైన అంశాలు, నిధుల కేటాయింపుల కారణంగా పరిశీలనలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యలకు కేవలం తాత్కాలిక పరిష్కారం కాకుండా తార్కిక ముగింపు ఇవ్వాలని సూచించారు.

### పెండింగ్ సమస్యలపై మళ్లీ ప్రత్యేక సమావేశం

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ సమీక్షించేందుకు 15 రోజుల నుంచి నెల రోజుల్లోగా మరోసారి సమావేశం నిర్వహించి, అర్జీదారుల సమక్షంలోనే ఎండార్స్‌మెంట్లు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.

### త్రాగునీరు, ఆర్.ఓ ప్లాంట్లకు ప్రాధాన్యత

ప్రజల నుంచి ప్రధానంగా త్రాగునీరు, సీసీ రోడ్లు, డ్రైన్లు, అంతర్గత రహదారులు, పాఠశాలల మౌలిక వసతులకు సంబంధించిన వినతులు అందాయని తెలిపారు. త్రాగునీటికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలకు అనుమతులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో అవసరమైన ఆర్.ఓ ప్లాంట్ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయించి 15 రోజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

### శ్మశాన వాటికల రహదారులు, కల్వర్టులకు నిధుల మంజూరు

రైతులు పొలాలకు వెళ్లేందుకు అవసరమైన కల్వర్టుల నిర్మాణ ప్రతిపాదనలను పరిశీలించినట్లు తెలిపారు. శ్మశాన వాటికలకు వెళ్లేందుకు దారి లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కలెక్టర్, అలాంటి సమస్యల పరిష్కారం కోసం 14 పనులకు తక్షణమే నిధులు మంజూరు చేశారు. పనులను వెంటనే ప్రారంభించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

### రూ.10 కోట్ల అభివృద్ధి పనులకు అంచనాలు

గత మూడు వారాల్లో అందిన వినతుల మేరకు సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రెయిన్లకు సంబంధించిన అంచనాల విలువ రూ.7 కోట్లుగా ఉందన్నారు. ఈ వారం వచ్చిన ప్రతిపాదనలను కలుపుకుని సుమారు రూ.10 కోట్ల పనులకు 'పల్లె పండుగ-3.0'లో భాగంగా అంచనాలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రూ.3.05 కోట్ల విలువైన పనులకు శాంక్షన్ జారీ చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. డబ్ల్యూ.కొత్తపల్లి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్స్ అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

### రెవెన్యూ, భూ రికార్డుల సమస్యలకు పరిష్కారం

రెవెన్యూ, సర్వే, భూ రికార్డులకు సంబంధించిన దాదాపు 50 సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. అర్హులైన రైతులకు వారి భూములను అప్పగించడం ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపినట్లు తెలిపారు. దీంతో రైతుల హక్కులను పరిరక్షించడంతో పాటు వారి భూ సంబంధిత సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించగలిగామని కలెక్టర్ వెల్లడించారు.

### ఇనామ్-2 పట్టా సమస్యలకు చెక్.. రైతుల్లో హర్షం

దీవెనపెంట గ్రామానికి చెందిన రైతులు ఎదుర్కొంటున్న 'ఇనామ్-2 పట్టా' సమస్యను అధికారులు పరిష్కరించి వన్-బి, అడంగల్ రికార్డులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. తొమ్మిది మంది రైతులకు సంబంధించిన భూ రికార్డుల సమస్యలు పరిష్కారం కావడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు.



### పీజీఆర్ఎస్ ద్వారా 14 రోజుల్లో పరిష్కారం

నేలపాడు గ్రామానికి చెందిన చిట్టేపూర్ రాము మునిరెడ్డి మ్యుటేషన్ దరఖాస్తును కేవలం 15 రోజుల్లో పూర్తి చేసి ఆమోదం తెలిపారు. గత 6-7 సంవత్సరాలుగా పరిష్కారం కాని భూ సమస్యలు పీజీఆర్ఎస్ ద్వారా కేవలం 14 రోజుల్లోనే పరిష్కారమై వన్-బి, అడంగల్ పత్రాలు పొందగలిగామని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

### లబ్ధిదారుల కృతజ్ఞతలు

జమ్ములదిన్నె గ్రామానికి చెందిన గురుం విజయరాజు, మద్దూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు తదితరులు తమ గ్రామాల్లో దశాబ్దాలుగా ఉన్న సమస్యలకు నాలుగు వారాల వ్యవధిలోనే పరిష్కారం లభించిందని పేర్కొంటూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆళ్లగడ్డలో 'అనంత అరణ్య'కు శ్రీకారం

**పాఠశాలల్లో పచ్చని భవిష్యత్‌కు 'అనంత అరణ్య' -నెట్ జీరో క్యాంపస్‌ల దిశగా అనంత అరణ్య కార్యక్రమం**

**కోటకందుకూరులో అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ ప్రారంభం -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







**నంద్యాల బ్యూరో, జూన్ 05 (రిపబ్లిక్ న్యూస్):** భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించడమే లక్ష్యంగా పాఠశాలలను 'నెట్ జీరో వేస్ట్ – హెల్తీ క్యాంపస్'లుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చేపట్టిన 'అనంత అరణ్య' కార్యక్రమం పర్యావరణ పరిరక్షణలో కీలక మైలురాయిగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆళ్లగడ్డ మండలంలోని కోటకందుకూరు గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాల ఆవరణలో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ (అనంత అరణ్య) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యేలు మొక్కలు నాటి హరితహార కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు కూడా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ పట్ల తమ బాధ్యతను చాటుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని, అనంత అరణ్య వంటి కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ద్వారా పచ్చదనాన్ని విస్తరించాలని, ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అనంత అరణ్య కార్యక్రమం కింద తొలి విడతలో జిల్లాలోని 50కి పైగా ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)తో పాటు ఇతర భాగస్వామ్య సంస్థల సహకారంతో పాఠశాలల్లో మొక్కల పెంపకంతో పాటు సోక్‌పిట్లు, కంపోస్ట్ పిట్లు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, కిచెన్ గార్డెన్లు, సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు వంటి పర్యావరణహిత చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలను 'నెట్ జీరో వేస్ట్ – హెల్తీ క్యాంపస్' లుగా అభివృద్ధి చేయడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించి సమాజంలో సుస్థిర మార్పుకు బాటలు వేయడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యతాభావం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. జిల్లాలో తొలి విడతగా 56 పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని విద్యాసంస్థలకు విస్తరించనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ ఆళ్లగడ్డ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పర్యావరణ స్పృహ పెంపొందించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో అమలు చేసి విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత పెంపొందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులు మరియు సంబంధిత శాఖల సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి

**ఆసక్తి గల పారిశ్రామికవేత్తలను గుర్తించి ప్రోత్సహించండి**

**జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాభివృద్ధికి ప్రత్యేక చర్యలు -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వయం ఉపాధి, సూక్ష్మ పరిశ్రమల ప్రోత్సాహక పథకాల ద్వారా వ్యాపారాలపై ఆసక్తి కలిగిన యువత, మహిళలు, పారిశ్రామికవేత్తలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ జిల్లా ఆయిల్ సీడ్ మిషన్ కార్యక్రమాల అమలుపై వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రుణాలు, సబ్సిడీలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మామిడి, అరటి వంటి ఉద్యాన పంటల సాగు అధికంగా ఉన్నందున, వాటికి విలువ ఆధారిత ప్రాసెసింగ్ (వాల్యూ యాడిషన్) చేపట్టడం ద్వారా రైతులు, పారిశ్రామికవేత్తలు మరింత ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించడం ద్వారా మరింత మంది యువ పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే అవకాశముందని కలెక్టర్ అన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డీఆర్‌పీలకు 50 యూనిట్ల లక్ష్యాన్ని నిర్దేశించామని, ఇప్పటివరకు 8 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన రుణాల మంజూరులో బ్యాంకర్లు సానుకూలంగా వ్యవహరించి పూర్తి సహకారం అందించాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం)ను ఆదేశించారు. జిల్లాలో నూనెగింజల పంటల సాగును విస్తరించేందుకు రైతులకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయిల్ సీడ్ పంటల సాగుపై ఆసక్తి ఉన్న రైతులను రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీఓలు) గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. అలాగే ఆయా పంటల మార్కెటింగ్, విక్రయాల విషయంలో కూడా రైతులకు అవసరమైన సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఎల్‌డీఎం అయ్యపురెడ్డి, మెప్మా పీడీ వెంకటదాసు, మత్స్యశాఖ అధికారి హీరానాయక్, పశుసంవర్ధక శాఖ అధికారి గోవిందనాయక్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మహబూబ్ బాషా, సంబంధిత శాఖల అధికారులు, డీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఉచిత కృత్రిమ చేతుల అమరిక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**చేతులు కోల్పోయిన దివ్యాంగులకు రూ.30 వేల విలువైన కృత్రిమ చేతులు ఉచితంగా అందజేత**

**జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు జి. రాజకుమారి**




**నంద్యాల, జూన్ 05 (రిపబ్లిక్ న్యూస్):** చేతులు కోల్పోయిన అర్హులైన దివ్యాంగులు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత కృత్రిమ చేతుల అమరిక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో మెగా కృత్రిమ చేతుల అమరిక శిబిరానికి సంబంధించిన ప్రచార గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతుల సాధికారత, స్వావలంబన పెంపు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీ ఇంటర్నేషనల్, ఎల్ఎన్-4 హ్యాండ్స్ మరియు చేయూత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 2026 సెప్టెంబర్ 6వ తేదీన అనంతపురంలో మెగా కృత్రిమ చేతుల అమరిక శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో చేతులు కోల్పోయిన అర్హులైన దివ్యాంగులకు సుమారు రూ.30 వేల విలువైన అత్యాధునిక కృత్రిమ చేతులను పూర్తిగా ఉచితంగా అమర్చనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. నంద్యాల జిల్లాకు చెందిన అర్హులైన లబ్ధిదారులు ముందస్తుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకుని ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎల్ఎన్-4 హ్యాండ్స్ సాంకేతికతతో రూపొందించిన ఈ కృత్రిమ చేతులు వినియోగదారులు రాయడం, పెయింటింగ్ చేయడం, ఆహారం తీసుకోవడం, నీరు తాగడం వంటి రోజువారీ కార్యకలాపాలను సులభంగా నిర్వహించేందుకు తోడ్పడటమే కాకుండా, సుమారు నాలుగు కిలోల వరకు బరువును ఎత్తగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని తెలిపారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దివ్యాంగులు మరింత ఆత్మవిశ్వాసంతో స్వతంత్ర జీవనం గడపగలరని ఆమె పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల సామర్థ్యాలను వెలికితీసి, వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపేందుకు నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ మానవతా దృక్పథంతో ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని కలెక్టర్ తెలిపారు. శిబిరానికి సంబంధించి రిజిస్ట్రేషన్ మరియు ఇతర వివరాల కోసం నంద్యాల కె.సి. కెనాల్ కాంపౌండ్ ఆవరణలోని రెడ్ క్రాస్ కార్యాలయాన్ని లేదా 89857 70583 మొబైల్ నంబర్‌ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యుడు ఉస్మాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేత హరినాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు.



**అనంతపురం/గుత్తి జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్):** గుంతకల్ టీడీపీ సీనియర్ నేత ఆర్. హరినాథ్ గౌడ్ జన్మదిన సందర్భంగా గుత్తి మండలం టిడిపి నాయకులు హరి నాథ్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ చేసి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. గుత్తి మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ గుత్తి మాజీ ఎంపీపీ వీరభద్రయ్య గుత్తి మాజీ పట్టణ కన్వీనర్ రవిశంకర్ గౌడ్. మాజీ సర్పంచ్ ప్రసాద్.మాజీ క్లస్టర్ ఇంచార్జి నెట్టికంటయ్య.పెద్దొడ్డి రాముగౌడ్.మురళి గౌడ్. తొండపాడు వెంకటేష్ యాదవ్.. మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

# ఏపీఎండిసి లో వేలకోట్ల అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలి.

## కామ్రేడ్స్ డిమాండ్.

**రైల్వే కోడూరు జూన్ 5 రిపబ్లిక్ న్యూస్.**




బెరైటీస్ గనులకు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మంగంపేట ఏపీఎండిసిలో జరిగిన వేల కోట్ల అవినీతి పై సమగ్ర విచారణ జరిపించాలని ఏపీఎండిసి పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు సిహెచ్ చంద్రశేఖర్, ఆర్ వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే ఏపీఎండిసి పరిరక్షణకై జూన్ 8న విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని, బల్క్ టెండర్ల ను వెంటనే రద్దు చేయాలని, అవుట్సోర్సింగ్ ట్రైని కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, పునరావాస బాధితులకు వెంటనే న్యాయం జరిగేలా చూడాలని కామ్రేడ్ల కోరారు

బెరైటీస్ పౌడర్ మాత్రమే ఎగుమతి చేయాలనే డిమాండ్ల సాధన కోసం జూన్ 8, సోమవారం ఉదయం 10:30 గంటలకు విజయవాడలో ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపీఎండీసీ పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు తెలిపారు.

ఈ సమావేశం గవర్నర్‌పేట, విజయవాడలోని ఎంబీవీకే విజ్ఞాన కేంద్రంలో జరగనుందనీ . సమావేశానికి మేధావులు, ఆలోచనాపరులు, ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, మిల్లర్ల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు పాల్గొననున్నట్లు తెలిపారు.

ఏపీఎండీసీని పరిరక్షించడం, మంగంపేట బెరైటీస్ భవిష్యత్తును కాపాడడం, కార్మికుల హక్కులను సాధించడం కోసం నిర్వహిస్తున్న ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కార్మికులు మంగంపేట గ్రామ ప్రజలు లకు పిలుపునిచ్చారు.

# దళితుల భూ సమస్యలు పరిష్కరించాలి

## ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి



**అనంతపురం/ కళ్యాణదుర్గం క్రైమ్, జూన్ 05,(రిపబ్లిక్ న్యూస్ ):**
దళితుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయంలో ఏవో టిఎం,చంద్రశేఖర్ కు దళితుల భూ సమస్యలు పరిష్కరించాలని సాకే హరి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూఎన్నో ఏళ్లగా దళితుల భూ సమస్యలు పరిష్కరించకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు.కుందుర్పి మండలం కృష్ణాపురం గ్రామంలో ముచ్చర్లపల్లి ఆంజనేయులుకు సర్వే నం 64-2 రెండు ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయించారని పట్టా,పాస్ పుస్తకాలు, రెవిన్యూ రికార్డుల్లో ఉన్నప్పటికీ కబ్జాదారులు దౌర్జన్యం చేస్తూ అడ్డుకోవడం అన్యాయమన్నారు.బెళుగుప్ప మండలం రామసాగరం గ్రామంలో దశాబ్దాల కాలంగా దళిత నారాయణస్వామి సాగులో ఉన్న భూమిని ఇతరులు ఆన్ లైన్ నమోదు చేయించుకోవడం దారుణమన్నారు. అటవీ శాఖ భూములును, భూములు ఉన్నవారే దౌర్జన్యంగా ఆక్రమించుకోవడం జరుగుతోందని భూమిలేని నిరుపేదలైన ఎస్సీ,ఎస్టీలకు మూడు ఎకరాలు చొప్పున భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రతి గ్రామంలోను స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు.

# పర్యావరణం దెబ్బతింటే .. ప్రాణాంతకమే

## ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జుల హేమలత



**అనంతపురం వైద్యం, జూన్ 05,(రిపబ్లిక్ న్యూస్ ):**
ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణం దెబ్బతింటోందని, అదే నిజమైతే ప్రాణాంతకమేనని ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ మేల్కొని మొక్కలు నాటి, చెట్లను సంరక్షించాలని, అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జుల హేమలత అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అనంతపురం నగరంలోని ప్రభుత్వాస్పత్రి ఆవరణలో అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమంలో మొక్కలు నాటి, నీళ్లు పోశారు. మిల్క్ బ్యాంక్ నోడల్ ఆఫీసర్, పీడియాట్రిక్ డాక్టర్ హరిణి, సీనియర్ ల్యాబ్ అసిస్టెంట్లు జ్యోతి, కామేశ్, కౌన్సిలర్ రాధ, ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేసే విద్యార్థులు పాల్గొన్నారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు.

**పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవాళి పాలిట ప్రాణాంతకం**

ఈ సందర్భంగా డాక్టర్ హేమలత తన సందేశాన్నిచ్చారు. ప్రకృతి తల్లిలాంటిదని, ప్రకృతికే కాకుండా ప్రాణకోటికీ చెట్లే ప్రాణాధారమని తెలిపారు. ప్రస్తుతం మొక్కలు పెంచేవారు తక్కువైపోయారని, ఉన్న చెట్లు నరికే వారి సంఖ్య పెరిగిపోతోందని పేర్కొన్నారు. దీంతో స్వచ్ఛమైన గాలి అందడం గగనమైపోతోందని వెల్లడించారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవాళి పాలిట ప్రాణాంతకం కానుందని ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ పరంగా గతంలో జరిగిన నష్టాలను పూరించే దిశగా ఈ తరం యువత సమాజాన్ని పునర్నిర్మించాలని హేమలత పిలుపునిచ్చారు. వాతావరణ సమతుల్యతలో ప్రతి జీవికి ఒక్కో పాత్ర ఉందన్నారు. ప్రస్తుతం మనకు అందుబాటు లో ఉన్న ఆధునిక సాంకేతికత ను సద్వినియోగం చేసుకుంటూ.. డ్రోన్ ద్వారా వ్యవసాయ, సామాజిక అటవీ అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని 50% పచ్చదనంతో నింపాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు.. జూన్ 5 పర్యావరణ దినోత్సవం రోజు నుండి వచ్చే కార్తీక మాసం వరకు వర్షాలు విరివిగా కురిసే సీజన్ కావడంతో ప్రతి ఇంట, ప్రతి ఊరిలో ఖాళీ జాగాల్లో విరివిగా మొక్కలు నాటాలని పీడియాట్రిక్ డాక్టర్ హరిణి పిలుపునిచ్చారు. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ.. తమ చుట్టూ వున్న పరిసరాలను పచ్చదనంతో నింపాలని ఆమె కోరారు.



# పీర్ల పండుగలో పచ్చని చెట్ల నరికివేతకు అడ్డుకట్ట వేయాలి

## అధికారులకు జనసేన-బీజేపీ నాయకుల వినతిపత్రం -మతసామరస్యానికి ప్రతీకగా పీర్ల పండుగ నిర్వహించాలి

**అనంతపురం/బెలుగుప్ప జూన్ 05,(రిపబ్లిక్ న్యూస్):**
పీర్ల పండుగలో పచ్చని చెట్ల నరికివేతకు అడ్డుకట్ట వేయాలని జనసేన-బీజేపీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఈనెల 26న నిర్వహించే పీర్ల పండుగను సంప్రదాయబద్ధంగా, మతసామరస్యాన్ని ప్రతిబింబించేలా ఘనంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. ఈ మేరకు మండల అధికారులకు వినతిపత్రం అందజేశారు.పీర్ల పండుగ హిందూ, ముస్లిం మతాల ప్రజలు కలిసికట్టుగా జరుపుకునే సోదరభావానికి ప్రతీక అని నాయకులు పేర్కొన్నారు. అయితే పండుగ సందర్భంగా నిర్వహించే అగ్నిగుండం కోసం పచ్చని చెట్లను నరికి ఉపయోగించకుండా, ఇప్పటికే ఎండిపోయిన చెట్లు, పనికిరాని కట్టెలు, రహదారులకు అడ్డంగా ఉన్న కొమ్మలు, మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

**వర్షాభావ పరిస్థితులు ఏర్పడి రైతాంగం నష్టపోతుంది**





పచ్చని చెట్లను విచక్షణారహితంగా నరికివేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, భూగర్భ జలాలు తగ్గిపోవడంతో పాటు వర్షాభావ పరిస్థితులు ఏర్పడి రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవడంతో పాటు ప్రకృతి పరిరక్షణ బాధ్యతను కూడా ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరుతూ తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఏఎస్సై రామదాసుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు కాశంశెట్టి సుధీర్, బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి మధు, బీజేపీ నాయకులు వన్నూరు స్వామి, వెంకటేశ్, జనసేన నాయకులు తిప్పేస్వామి, అభి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నియంతరణపై నిఘా.

## ..జిల్లా వ్యాప్తంగా కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు.

## 5 నెలల్లో 8 కేసులు, 23 మంది అరెస్ట్, 23.193 కేజీల గంజాయి సీజ్.

## ..యువత భవిష్యత్తును నాశనం చేస్తే కఠిన చర్యలు.-జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.

**నంద్యాల జిల్లా క్రైమ్ జూన్ 05,(రిపబ్లిక్ న్యూస్ ):**
నంద్యాల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నామని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) శ్రీ సునీల్ షోరాణ్, ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగానే గత కొన్ని నెలలుగా విస్తృత తనిఖీలు చేపడుతున్నామని,పాతనేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచడం ద్వారా ఈ ఏడాది జనవరి నెల నుండి మే నెల వరకు (గడిచిన ఐదు నెలల్లో) సాధించిన పురోగతిని ఆయన వెల్లడించారు.

**స్కూల్ ,కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు**

గంజాయిని అణచివేయడంతో పాటు, యువత దీని బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లాలోని వివిధ కళాశాలల్లో,ముఖ్యమైన ప్రాంతాలలో విద్యార్థులకు,ప్రజలకు గంజాయి మరియు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యువత తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోకూడదనే ఉద్దేశంతోనే ఈ చైతన్య కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

జనవరి నుండి మే నెల వరకు (గడిచిన ఐదు నెలల్లో) జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసుల వివరాలను ఎస్పీ వెల్లడించారు.

**నమోదైన కేసులు: 08**

**అరెస్ట్ అయిన నిందితులు:-**

23 మంది. స్వాధీనం చేసుకున్న గంజాయి: 23.193 కేజీలు



**నంద్యాల జిల్లా ఎస్పీ హెచ్చరిక**

"గంజాయి రవాణా చేసినా, విక్రయించినా, లేదా యువతను వ్యసనాల వైపు పురికొల్పినా ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదు.నిందితులపై కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేస్తాం. గంజాయి రవాణా లేదా విక్రయాలకు పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేయడానికి కూడా వెనకాడం అన్నారు.యువత చెడు అలవాట్లకు బానిసై తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని,జిల్లాలో ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ స్పష్టం చేశారు.

**సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత.**




పోలీసు సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని నంద్యాల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) సునీల్ షోరాణ్ పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నేడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది, హోంగార్డులు హాజరై, తమ వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలను ఎస్పీ కి విన్నవించుకున్నారు.సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించిన జిల్లా ఎస్పీ, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. బాధితుల సమస్యలపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి భరోసా కల్పించారు. అంతేకాకుండా, ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయ అధికారులను ఎస్పీ అక్కడికక్కడే ఆదేశించారు.

# అగ్నిప్రమాద బాధితునికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం.







**రైల్వే కోడూరు జూన్ 5 రిపబ్లిక్ న్యూస్.**
పెనగలూరు మండలం సిద్ధారెడ్డి పల్లి పంచాయతీ పరిధిలోని కంబాలకుంట హరిజనవాడ గ్రామానికి చెందిన గనుక పెంట నరసయ్య గృహం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయినది ఈ సంఘటనలో ఆ కుటుంబం సర్వం కోల్పోయినది ఒట్టి చేతులతో వీధిన రెడ్డి ఆవేదనతో లబోదిబోకుంటున్న తరుణంలో రైల్వే కోడూరు జనసేన పార్టీ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆ కుటుంబానికి బాసటగా నిలిచి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగినది కంబాలకుంట గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు,ఇంట్లోని సామగ్రి పూర్తిగా దగ్ధమై కుటుంబ సభ్యులు ఒట్టి చేతులతో మిగిలిపోయారు. ఈ విషాదకర ఘటన గురించి తెలుసుకున్న శాసనసభ్యులు అరవ శ్రీధర్ బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ, బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలు ఎంతో బాధాకరమని, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడం జనసేన పార్టీ సిద్ధాంతమని తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ కుటుంబానికి తోడుగా ఉంటామని తెలియజేశారు.అలాగే అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర పగలడాలా చంద్ర శేఖర్ పెనగలూరు మండలం జనసేన పార్టీ సీనియర్ నాయకులు యర్రంశెట్టి హరిబాబుతో పాటు జనసేన యువనాయకులు గొబ్బూరు హరి,కొడిదల సాయి , కోనేటి శివయ్య , గుత్తి మోహన్ , కేత నరసింహ , మొలకల సాయి , గొబ్బూరు రామచంద్ర, గురుగుంట్ల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.